



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 184 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 10 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 184 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 10 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి సర్కార్
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసే వరకు పోరు
- నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచారు
- నిరుద్యోగభృతి పేరుతో మరో వంచన
- కూటమి సర్కర్ వైఫల్యాలను ఎత్తిచేపేలా వైయస్ఆర్‌సీపీ నిరసనలు
- అన్ని వర్గాలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి
- వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- పల్లెపల్లెలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు
- ప్రజల్లో పార్టీకి ఉన్న పట్టును చాటుకునేలా కార్యక్రమాలు
- ఉత్సాహంగా కార్యకర్తులు, నాయకులు పాల్గొనాలి: సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడిన పార్టీ రాష్ట్ర సమన్వయ కర్త సజ్జల రామకృష్ణారెడ్డి



**పెన్ పవర్ డెస్క్:** ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. యువత పోరు, పార్టీ ఆవిర్భావ దినోత్సాలపై ఆదివారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

రాష్ట్ర వ్యాప్తంగా యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మొత్తం రూ.3900 కోట్ల మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే ఈ బడ్జెట్‌లో కేవలం రూ.2600 కోట్లు కేటాయించడం దుర్మార్గం.

వివరాలు 2లో..



## న్యూజిలాండ్‌పై ఘన విజయం..

### టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ



**పెన్ పవర్ డెస్క్:** టీమ్ఇండియా అదరగొట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత్ ఆరు బంతులు మిగిలుండగానే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (76బీ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. విరాట్ కోహ్లీ (1) తీవ్ర నిరాశపర్చాడు. శ్రేయస్ అయ్యర్ (48బీ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (34బి), శుభ్‌మన్ గిల్ (31), అక్షర్ పటేల్ (29), హార్దిక్ పాండ్య (18), రవీంద్ర జడేజా (9బి) పరుగులు చేశారు.

వివరాలు 2లో..

ప్రత్తిపాడు జనసేన నేతపై పవన్ సీరియస్..

## చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సూచన



**పెన్ పవర్ డెస్క్:** మహిళా దినోత్సవం రోజున ప్రత్తిపాడు లో జనసేన నేత చేసిన వీరంగంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. ప్రత్తిపాడు ఇంచార్జ్ పై చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. శనివారం రోజు ప్రత్తిపాడు జనసేన నాయకుడు తమ్మయ్య బాబు ప్రతిపాడు పీహెచ్‌సీ కి వెళ్లి హల్ చల్ చేశాడు. డ్యూటీ ఉన్న డాక్టర్ ని మహిళ అని చూడకుండా అవమానకరంగా మాట్లాడుతూ.. బీభత్సం సృష్టించాడు.

వివరాలు 2లో..

## ఎమ్మెల్యే కోటంరెడ్డికి నారా లోకేశ్ అభినందనలు



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆదివారం అభినందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. నియోజకవర్గంలో ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీధర్ రెడ్డి శ్రీకారం చుట్టారని మెచ్చుకున్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే ఇదొక అరుదైన ఘట్టమని లోకేశ్ పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా వివరాలను ప్రజలతో పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. తోటి ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తిగా నిలిచారని నారా లోకేశ్ కొనియాడారు.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

- ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం
- మృతి చెందిన తీగల కృష్ణారెడ్డి మనవడు కనిష్క్ రెడ్డి
- కనిష్క్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కవిత



**పెన్ పవర్ డెస్క్:** ఇటీవల మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు, మూసారాంబాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తెలిసిందే. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కనిష్క్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దాంతో తీగల

వివరాలు 2లో..

## మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన.. బీజేపీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** స్వచ్ఛ ఏపీ లో భాగంగా ప్రభుత్వం పలుచోట్ల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాంట్లను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కాపవరం శివారులోనూ ప్లాంట్ నిర్మాణం కోసం కసరత్తులు జరుగుతున్నాయి. అయితే కాపవరం జిల్లా షరిషత్‌కు సంబంధించి 12 ఎకరాలు, జలభద్రపురం ఏపీ ఇండస్ట్రీయల్‌కు సంబంధించి 34 ఎకరాల భూములు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా

వివరాలు 2లో..

## నాటో నుంచి అమెరికా వైదొలగాలి

- నాటో భవిష్యత్తుపై మస్క్ కీలక వ్యాఖ్యలు
- యూరోప్ రక్షణకు అమెరికా నిధులు సమంజసం కాదన్న మస్క్.
- నాటో నిధులపై గతంలో ఆందోళన వ్యక్తం చేసిన ట్రంప్.



**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, ఉత్తర అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ నుంచి అమెరికా వైదొలగాలని సూచించారు. ప్రభుత్వ సామర్థ్య విభాగం సహ ఛైర్మన్‌గా ఉన్న మస్క్, అమెరికా నాటో నుంచి తక్షణమే నిష్క్రమించాలనే ఒక సోషల్ మీడియా పోస్ట్‌కు స్పందిస్తూ

వివరాలు 2లో..


## మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన తెదేపా



**పెన్ పవర్ డెస్క్:** తెదేపాలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విష యంలో ఉత్కంఠకు తెరప డింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ను ప్రకటిం చారు. కావలి గ్రీష్మ( ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు(బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్

వివరాలు 2లో..


## తీవ్ర వడగాలులు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక!



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో భానుడు భగభగమంటున్నాడు. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్రమైన ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో

వివరాలు 2లో..

## ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరిన ఉప రాష్ట్రపతి... పరామర్శించిన ప్రధాని మోదీ



**పెన్ పవర్ డెస్క్:** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ అస్వస్థతకు గురయ్యారు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్ లో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ నేడు ఢిల్లీ ఎయిమ్స్ ను సందర్శించారు. చికిత్స పొందుతున్న జగదీప్ ధంకర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ విషయాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఉప రాష్ట్రపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని, ఆయన ఆరోగ్యం కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు. కాగా, 73 ఏళ్ల జగదీప్ ధంకర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలుస్తోంది. ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం ఆయనకు క్రిటికల్ కేర్ యూనిట్ లో చికిత్స అందిస్తోంది.

- ఢిల్లీ ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్లో ధంకర్ కు చికిత్స
- ఉప రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్న ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం
- త్వరగా కోలుకోవాలంటూ మోదీ స్పందన

## ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత

- గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు
- 16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



**పెన్ పవర్ డెస్క్:** ప్రమాదం జరిగిన 16 రోజులకు ఎట్టకేలకు ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం బాగా కుళ్లిపోయి నుజ్జునుజ్జయిన స్థితిలో ఉంది. ఆ మృతదేహం టన్నెల్ బోరింగ్ మెషిన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది అని భావిస్తున్నారు. అయితే, అతడి కుటుంబ సభ్యులు గుర్తించిన తర్వాత ఓ నిర్ధారణకు రానున్నారు. కాగా, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు అందించనున్నట్టు తెలుస్తోంది. టన్నెల్ నుంచి వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టన్నెల్ ప్రమాదంలో మొత్తం 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే.

## ఎడిటర్ వ్యూ

### పదవులన్నీ ఇక వారికే.. పనిచేసిన వారికి తర్వాతేనా?

రెండు తెలుగు రాష్ట్రాలను వారసత్వ రాజకీయాలే శాసిస్తున్నాయి. కుటుంబ రాజకీయాలే ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల్లోనే ఇది ఎక్కువగా ఉంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీకి ఇది కొద్దిగా దూరమయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు మాత్రం వారసత్వ రాజకీయాలు అందిపుచ్చుకుంటున్నాయి. వారిదే హవా నడుస్తుంది. వారికే పార్టీ పగ్గాలయినా.. ప్రభుత్వ పదవులయినా.. పార్టీ జెండా మోసిన వారిని కాకుండా కుటుంబ సభ్యులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ తప్పదు. వారు లేకుంటే నాయకత్వం లేదు. వారి వల్లనే పార్టీ నిర్మాణం దగ్గర నుంచి అవసరమైన అన్ని పనులు జరుగుతుండటంతో వారిని విస్మరించి, కాదని వేరే ఏమీ చేయలేని పరిస్థితి పార్టీ అధినేతలది.

**తెలంగాణలోనూ...**

తెలంగాణలో బీఆర్ఎస్ ఫక్తు కుటుంబ పార్టీగా ముద్ర పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుమారుడు కేటీఆర్ మంత్రిగా ఉన్నారు. మేనల్లుడు హరీశ్ రావు మంత్రిగా ఉన్నారు. కుమార్తె కల్వకుంట్ల కవిత రాజ్యసభ, పార్లమెంటు లేదంటే ఎమ్మెల్సీగానో పదవులు పొందారు. ఇక కేసీఆర్ సోదరుడు మేనల్లుడు సంతోష్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ఇలా అందరూ వాళ్లే. ఇదే పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమయిందన్న విశ్లేషణలు వినపడ్డాయి. అయినా అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఆ నలుగురే పార్టీని నడుపుతన్నారు. అంతకు మించి వేరే ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే వందల కోట్ల రూపాయల నిధులున్న పార్టీ బాధ్యతలను వేరే వారికి అప్పగించే సాహసాన్ని గులాబీ బాస్ చేయరనే చెప్పాలి.

**టీడీపీ, వైసీపీలోనూ...**

ఇక తెలుగుదేశం పార్టీలో కూడా ఏపీలో ఫక్తు వారసత్వ రాజకీయాలను నడుపుతుంది. మొన్నటి ఎన్నికల్లో ఐదు టిక్కెట్లు ఆ కుటుంబానికే దక్కాయి. చంద్రబాబు, లోకేశ్, నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురంద్రీశ్వరి, శ్రీభరత్ లు టిక్కెట్లు పొంది చట్టసభలకు ఎన్నికయ్యారు. మంత్రి వర్గంలోనూ నారా కుటుంబం నుంచి ఇద్దరున్నారు. పార్టీ పదవులను కూడా వారిద్దరే చూసుకుంటున్నారు. దీంతో ఒక కుటుంబం చేతిలోనే పార్టీ ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అలాగే విపక్ష నేత వైసీపీ అధినేతజగన్ కూడా అదే తరహా రాజకీయాల నుంచి వచ్చారు. తండ్రి వైఎస్ వారసత్వరాజకీయాలను అందుకుని సొంత పార్టీ పెట్టుకున్నారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్ పనిచేస్తున్నారు. ఇక అధికారంలో ఉన్నప్పుడు జగన్ బంధువులు అనేక మంది టిక్కెట్లు పొందారు. పదవులు సాధించుకున్నారు. ఇలా ఈ రెండు పార్టీలూ వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేసినట్లే కనపడుతుంది.

**జనసేనలోనూ...**

ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అయినా వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉంటారని భావిస్తే, ఆయన కూడా తనకుటుంబానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న కామెంట్స్ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. నాదెండ్ల భాస్కర్ రావు వారసత్వాన్ని రాజకీయంగా ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ అందిపుచ్చుకున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పోస్టుకు నాగబాబు నామినేషన్ వేయడంతో కొణిదల కుటుంబంలో మూడో వ్యక్తి పదవి పొందేందుకు రెడీ అయినట్లే. పార్టీ కోసం కష్టపడ్డారన్న పేరు మీద నాగబాబును ఎంపిక చేయడంతో మరోసారి వారసత్వ రాజకీయాలు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. చిరంజీవి ఇప్పటికే కేంద్ర మంత్రిగా పనిచేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో నాగబాబు కూడా మంత్రి అయితే ఒకే కుటుంబం నుంచి కేబినెట్ లో ఇద్దరు ఉన్నట్లే అనుకోవాలి. వారసులకు తప్ప పోస్టుల ప్రాధాన్యత మరెవ్వరికీ లేదన్నది వాస్తవం.

# 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- మొదటి పేజి తరువాయి

అంటే విద్యార్థుల సంఖ్యను కూడా కుదించేందుకు ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువులకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయిదు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టడం రాక్షసత్వం. ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీల నుంచి విద్యార్థులను వెళ్ళగొడుతున్నారు. దిక్కుతోచని స్థితిలో చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కారు చోద్యం చూస్తోంది. పేద పిల్లలకు పెద్ద చదువులు సాకారం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఆనాడు మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చారు. నిరుపేద ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో నాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ కు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు సర్కార్ 2014-19 మధ్యలో ఈ పథకాన్నికి తిలోదకాలు ఇచ్చింది. ఉద్దేశపూర్వకంగా బకాయిలు పెట్టి, కాలేజీ యాజమాన్యాలను, విద్యార్థులను ఇబ్బందుల పాలు చేసింది. వైయస్ఆర్ బాటలో మరో రెండడుగులు ముందుకు వేసిన వైయస్ జగన్ గారు 93 శాతం మంది విద్యార్థులకు మేలు చేసేలా ఈ పథకాన్ని విస్తరింపచేశారు. ఇప్పుడు మళ్ళీ చంద్రబాబు కూటమి సర్కార్ ఈ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తోంది.

**నిరుద్యోగులను అడుగడుగునా వంచిస్తోంది**

కూటమి ప్రభుత్వంపై యువతలోనూ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించారు. ఇరవై లక్షల ఉద్యోగాలు లేదా ప్రతినెలా మూడు వేల రూపాయల చొప్పున నిరుద్యోగభృతి చెల్లిస్తానంటూ ఇచ్చిన హామీ ఏమయ్యింది? ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.7200 కోట్లు అవసరం. కానీ గత బడ్జెట్ లో దీనికి కేటాయింపులు లేవు. ఈ ఏడాది బడ్జెట్ లోనూ పైసా కూడా కేటాయించలేదు.

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటుపరంకు కుట్ర**

ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేరసేందుకు వైయస్ఆర్‌సీపీ హయాంలో పదిహేడు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు. ఇందులో అయిదు కాలేజీల నిర్మాణం పూర్తయ్యి, తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన వాటిల్లో నిర్మాణపనులు పూర్తిచేసి, తరగతులను ప్రారంభించాల్సి ఉంది. కానీ వాటిని కూడా ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్రప్రభుత్వమే లేఖ రాయడం దుర్మార్గం. 2019లో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎనిమిది వేల కోట్ల రూపాయలకు పైగా నిధులతో ఒకేసారి పదిహేడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టింది. వీటిల్లో విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల కాలేజీలుల 2023లో ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా అదనంగా 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 2019 వరకు రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో కేవలం 11 వైద్య కాలేజీలే ఉండేవి. వందేళ్ళ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టిన ఘనత వైయస్ జగన్ గారికే దక్కుతుంది. అయితే కొత్త మెడికల్ కాలేజీలను, వాటిద్వారా వచ్చే సీట్లను కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోంది. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షంగా వైయస్ఆర్‌సీపీ యువతకు, విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వం విధానాలపై పోరాడాలి. అందుకోసం తలపెట్టిన యువత పోరులో కలిసి వచ్చే అన్ని విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలతో వైయస్ఆర్‌సీపీ నేతృత్వంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలి. అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులు, యవతతో కలిసి వైయస్సార్సీపీ శ్రేణులు ప్రదర్శన, ధర్నా కార్యక్రమం చేపట్టాలి. అనంతరం కలెక్టర్లకు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల స్థాయి నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలి.

**వాడవాడలా పార్టీ ఆవిర్భావ వేడుకలు**

ఈనెల 12వ తేదీ వైయస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం. రాష్ట్రంలోని వాడవాడలా పార్టీ ఆవిర్భావ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలి. ప్రతి పల్లెలోనూ పార్టీ జెండాలను ఎగురవేయాలి. ప్రజల్లో వైయస్ఆర్‌సీపీకి ఉన్న బలాన్ని చాటుకోవాలి. పార్టీ పట్ల సానుభూతితో ఉన్న శ్రేణులను ఆవిర్భావ వేడుకల్లో భాగస్వాములను చేయాలి. ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణను నిలబెట్టుకుంటూ, రానున్న రోజుల్లో వారికి అండగా ఉంటామనే భరోసాను కల్పించాలి. మండలస్థాయి కమిటీల ఏర్పాటుకు కూడా నియోజకవర్గ ఇన్‌చార్జీలు వెంటనే చర్యలు తీసుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.

## ప్రత్తిపాడు జనసేన నేతపై పవన్ సీరియస్.. చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సూచన

- మొదటి పేజి తరువాయి

ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చేయాలని మహిళా డాక్టర్ తో పాటు పలువురు సిబ్బందిని తమ్మయ్య బాబు హెచ్చరించారు.

దీనికి సంబంధించిన వీడియో కాస్త నెట్టింట చక్కర్లు కొట్టడంతో జనసేన నేత తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మహిళ దినోత్సవం రోజు డ్యూటీలో ఉన్న మహిళా డాక్టర్ పై నోరు పారేసుకోవడం ఏంటని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్ చేశారు. దీనిపై జనసేన అధిష్టానం స్పందిస్తూ.. ప్రత్తిపాడు జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్య బాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన వ్యవహార శైలి పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తమ్మయ్య బాబుపై చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులకి సూచించారు. అంతేగాక ప్రత్తిపాడు పీహెచ్‌సీ వైద్యురాలు డా. శ్వేత పట్ల జనసేన ఇన్చార్జి తీరుపై విచారించి తక్షణమే నివేదిక ఇవ్వాలని జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడికి ఆదేశాలు జారీ చేశారు.

## తీవ్ర వడగాలులు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక!

- మొదటి పేజి తరువాయి

జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ లో రేపు పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తాజాగా వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం, మారేడుమిల్లి, నెల్లిపాక, వైరామవరం మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే.. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి, గుమ్మ లక్ష్మీపురం, జియ్యమ్మవలస, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం మండలాల్లోనూ, ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వడగాలులు తీవ్ర ప్రభావం చూపుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు పగటి పూట బయటకు రావొద్దని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన.. బీజేపీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఈ భూములను శనివారం మంత్రి నారాయణ పరిశీలించారు. ప్లాంట్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను స్థానిక ఎమ్మార్వో సత్యకృష్ణ, రాజమండ్రి మున్సిపల్ ఈఈ-2 మాధవిని అడిగి తెలుసుకున్నారు అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు.

అయితే ప్లాంట్‌ను స్థానిక బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మంత్రి నారాయణ పర్యటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నేతలకు సమాచారం ఇవ్వకుండా ప్రతిపాదనలు పంపారని, బలభద్రపురం-కాపవరం గ్రామాల్లో వద్దని అంటున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దని సూచిస్తున్నారు. మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన దురదృష్టకరమన్నారు. అవసరమైతే ప్రజల తరపున పోరాటం చేస్తామని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

- మొదటి పేజి తరువాయి

కృష్ణారెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కనిష్క్ రెడ్డి తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. అంతకుముందు, కనిష్క్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## నాటో నుంచి అమెరికా వైదొలగాలి


- మొదటి పేజి తరువాయి

ఈ వ్యాఖ్యలు చేశారు. యూరోప్ రక్షణ కోసం అమెరికా నిధులు చెల్లించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. మార్చి 2న కూడా మస్క్ ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాటో, ఐక్యరాజ్యసమితి నుంచి అమెరికా వైదొలగాలని కోరుతూ సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్ తో ఆయన ఏకీభవించారు. 32 సభ్య దేశాలు కలిగిన నాటో తన 76వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం నాటో విషయంలో గతంలో పలుమార్లు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. జీడీపీలో కొంత శాతం రక్షణ కోసం ఖర్చు చేసే సభ్య దేశాలకు మద్దతు ఇచ్చే విధంగా అమెరికా తన విధానాలను రూపొందించుకోవాలని ఆయన అన్నారు. నిధులు చెల్లించని దేశాలను తాము రక్షించబోమని ట్రంప్ స్పష్టం చేశారు.

కాగా, 2023 చట్టం ప్రకారం, సెనేట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ లేకుండా అధ్యక్షుడు ఏకపక్షంగా నాటో నుండి వైదొలగడానికి వీలు లేదు.

## న్యూజిలాండ్‌పై ఘన విజయం.. టీమ్‌ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ

- మొదటి పేజి తరువాయి




భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం ఇది మూడోసారి. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా నిలవగా.. 2013లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (63), మైకేల్ బ్రాస్‌వెల్ (53ల) రాణించారు. రచిన్ రవీంద్ర (37), గ్లెన్ ఫిలిప్స్ (34), ఫర్వాలేదనిపించారు. విల్ యంగ్ (15), కేన్ విలియమ్సన్ (11), టామ్ లేథమ్ (14), మిచెల్ శాంట్నర్ (8) పరుగులు చేశారు. నాథన్ స్మిత్ 0 (1) నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 2, వరుణ్ చక్రవర్తి 2, రవీంద్ర జడేజా, షమి చెరో వికెట్ పడగొట్టారు.

## మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన తెదేపా

- మొదటి పేజి తరువాయి

గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

ఎమ్మెల్యే కోటాలో మొత్తం ఐదు స్థానాలకు ఎన్నిక జరగనుండగా.. ఒక స్థానాన్ని ఇప్పటికే మిత్రపక్షం జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరపున కొణిదెల నాగబాబు నామినేషన్ కూడా వేశారు. మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థుల ఎంపికకు చంద్రబాబు కసరత్తు చేస్తున్న క్రమంలో.. భాజపాకు ఒక స్థానం కేటాయించాలని ఆ పార్టీ పెద్దలు రంగంలోకి దిగారు. తెలుగుదేశం నుంచి ఆశావహుల సంఖ్య భారీగానే ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా భాజపాకు ఒక స్థానం కేటాయిస్తూ తెదేపా నిర్ణయం తీసుకుంది.

ఈసారి భాజపాకు ఒక సీటు ఇచ్చినందున సర్దుబాటు చేయలేకపోతున్నామని, 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడుతున్నందున అప్పుడు అవకాశం కల్పిస్తామని ఆశావహులకు పార్టీ పెద్దలు సర్ది చెబుతున్నారు. ఈ మేరకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్‌కు అధిష్ఠానం నుంచి ఫోన్లు వెళ్లినట్టు సమాచారం.

## టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్యాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు.

## ముఖ్యమంత్రి గారూ!

# ఇదేం పర్యటన?

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం నాడు జరిపిన మార్కాపురం పర్యటన వల్ల జిల్లా ప్రజలకు జరిగిన మేలేమీ లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు ఆదివారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనపై విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి చంద్ర బాబు 30 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని సైదా ఆక్షేపించారు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ప్రాజెక్టు నిర్వాసితుల గురించి గానీ, అదనపు నిధులు కేటాయించడం గురించి గానీ ఒక మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు వెనుకబడ్డ మార్కాపురం ను జిల్లాగా చేసి తర్వాత అడుగు పెడతానని చెప్పిన చంద్రబాబు మాట తప్పారని సైదా విమర్శించారు సభలో మొక్కుబడిగా చంద్రబాబు మాట్లాడారే తప్ప ప్రజలకు ఉపయోగపడే వాగ్దానాలు గాని మాటలు గాని ఏమీ చెప్పకపోవడం విడ్డూరమని సైదా చెప్పారు అన్ని రంగాల్లో వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతానికి ముఖ్యమంత్రి వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఎంతో ఆశించారని, అయితే ముఖ్యమంత్రి పర్యటన ముగిసిన తర్వాత ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని సైదా అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహజ ధోరణిలో చూస్తా, చేస్తా, కల నెరవేరుస్తా , చేసేది నేనే, నేనున్నాను అనే పడికట్టు పదాలు తప్ప, మరో మాట మాట్లాడలేదని సైదా తీవ్రంగా దుయ్యబట్టారు ముఖ్యమంత్రి సభలో ఒక సాధారణ మహిళ, ఒక విద్యార్థిని చంద్రబాబును అడిగిన తీరు ఎంతో బాగుందన్నారు వారికున్న పరిజ్ఞానం కూడా మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేకపోవడం బాధాకరమని సైదా విమర్శించారు మొత్తానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన మూడు సాకులు, ఆరు అబద్ధాలుగా, ఆత్మ స్తుతి పరనింద లా కొనసాగిందే తప్ప, జిల్లా ప్రజలకు జరిగిన మేలేమీ లేదంటూ సైదా విమర్శించారు.

# పెన్ పవర్ ప్రకాశం

## కందుకూరు అభివృద్ధిపై సమావేశం



**కందుకూరు పెన్ పవర్, మార్చి 9:**
మాజీ ఎమ్మెల్యే దివి శివరాం అధ్యక్షతన శివరాం గృహంలో కందుకూరు అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దివి శివరాం అధ్యక్షత వహించగా , పాలేటి కోటేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు, చింతర బోయిన నరేష్, బోడపాటి శ్రీను,గోపాల్, రాము, మణి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఐఓసీ వారికి పెట్రోల్ బంకు పెట్టుకొనుటకు లీజుకు ఇచ్చిన కారణంగా,దాన్ని వ్యతిరేకిస్తూ పై అధికారులకు,ప్రభుత్వ పెద్దలకు,మెమొరాండం ఇచ్చి ఉన్నాము కనుక దాన్ని రద్దు విషయం పురోగతి గురించి చర్చించుట, ఎలా ముందుకు వెళ్ళాలి అనే అంశంపై చర్చించారు. కందుకూరు పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ గురించి అధికారులతో మాట్లాడడం, మైనర్ లు ,వాహనాలు నడపకుండా పోలీసు వారు చర్యలు తీసుకోవాలని కోరారు. అసైన్డ్ ల్యాండ్స్ ను క్రమబద్ధీకరించి వారికి అనుభవ దారులకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. కందుకూరు నియోజకవర్గం మళ్లీ ప్రకాశం జిల్లాలో కలుపుట గురించి, పురోగతి గురించి చర్చించారు.అభివృద్ధి మండలిని విస్తరించడం దీనికి అనుబంధంగా మండల కమిటీలు ఏర్పాటు చేయడం గురించి చర్చించారు. ఈ అభివృద్ధి మండలిని బలపరచడం కోసం నియోజకవర్గ పరిధిలోని లాయర్లు చార్టెడ్ అకౌంటెంట్స్ ను, కాంట్రాక్టర్స్ ను, వివిధ ప్రజా సంఘాల నాయకులను కలిసి ఆహ్వానించడం మళ్ళీ త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలి అని తీర్మానించారు.

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల, హల్చల్ చేసిన అనసూయ భరద్వాజ్







**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 9**
గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక బట్టల షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి , టివి యాంకర్ అనసూయ భరద్వాజ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. మొదటగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, అనసూయ భరద్వాజ్ లు షాప్ ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా యాంకర్ అనసూయ తో కలిసి, ఎమ్మెల్యే షాపింగ్ మాల్ ను సందర్శించి హాల్చల్ చేశారు.. గిద్దలూరు పట్టణంలో ప్రారంభించిన షాపింగ్ మాల్ మంచి లాభాలతో ప్రజల మన్ననలు పొందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వం

ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు.
జీ కే ఎన్ కాలువ వెడల్పు బాధ్యత నేను తీసుకుంటా: ఎంపీ వేమిరెడ్డి.
మంచి మనసున్న వ్యక్తి మనకు ఎంపీ గా ఉండటం మన అదృష్టం.
కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని విధాలా అభివృద్ధి.
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.
టీడీపీలో చేరిన కందుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య.
కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.













**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 09:**
ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండల కేంద్రములో ఆదివారం ఉదయం టిడిపి, జనసేన మరియు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మరియు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముందుగా పార్టీ నాయకులందరూ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా నాగేశ్వరరావు ను గెలిపించిన తర్వాత ఒక్కసారైనా ఖచ్చితంగా వచ్చి, మమ్మల్ని గెలిపించినందుకు మీ అందరిని చూడాలని కోరికతో ఈ సమావేశం ఆత్మీయ సమావేశం పెట్టడం జరిగిందన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇలాంటి ఆత్మీయ సమావేశాలు త్వరలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరినట్లుగా గొట్టిపాటి కొండప నాయుడు కెనాల్ వెడల్పు చేసి రాళ్లపాడు ప్రాజెక్టు కు నీరు వచ్చే బాధ్యతను నేను తీసుకుంటానని ఎంపీ భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల వారు వాటర్ ప్లాంట్ కావాలని కోరగా, కచ్చితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే బాధ్యతను వి.పి.ఆర్ ఫౌండేషన్ తీసుకుంటుందని, త్వరలో మా సభ్యులు గ్రామాల్లో పర్యటించి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని, ఏర్పాటు చేసిన తర్వాత వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా వి. పి.ఆర్ ట్రస్ట్ ద్వారా చూసుకుంటామని ఎంపీ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ టిడిపి జనసేన మరియు బిజెపి నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన నియోజకవర్గంలో ఎలక్షన్ ముందు ప్రజలకు ఏవైతే హామీలు చెప్పామో అవి నెరవేర్చి ప్రజల మనసులు గెలవాలని ఒక ఆలోచనతో ఈరోజు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం తీసుకొచ్చిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన సాగిస్తుందని, గత ప్రభుత్వంలో చేసిన విధ్వంసాన్ని గాడిలో పెట్టి, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలాగే మన యువ నాయకులు నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యంగా మన నియోజకవర్గంలో బిపిసిఎల్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువకులకు తప్పకుండా ఉపాధి లభిస్తుందని మరియు నియోజకవర్గ పారిశ్రామికంగా చాలా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారానే మంచినీటి సరఫరా జరుగుతుందని, కానీ ప్రస్తుతం రాళ్లపాడు ప్రాజెక్టులో 12 అడుగుల మేర నీరు ఉందని రాబోయే వేసవి కాలంలో నియోజకవర్గంలో నీటి ఇబ్బందులు లేకుండా జీ.కే ఎన్ కాలువ వెడల్పు చేసి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఎంపీని కోరారు. కందుకూరు నియోజకవర్గంలో కూడా చాలా ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉన్నందున వి పి ఆర్ ట్రస్ట్ ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారు ఎంపీ కి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కృషి చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక కూటమి ధర్మాన్ని పాటిస్తూ అందరి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపటానికి కృషి చేస్తామని తెలిపారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ శివరాం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్ర ప్రజలు రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించగల ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు ను నమ్మి కూటమి

ప్రభుత్వాన్ని గెలిపించాలని వారి నమ్మకానికి తగ్గట్లుగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మరియు నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి మాలకొండయ్యను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు మరియు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబును కలసిన పలువురు నాయకులు







**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు శనివారం నాడు మార్కాపురం పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పలువురు పొదిలి మండలానికి చెందిన నాయకులు కలుసుకున్నారు ఈ సందర్భంగా చంద్రబాబుతో మాట్లాడి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు పొదిలి మండలంలోని నాయకులను చంద్రబాబు నాయుడుతో మాట్లాడేందుకు మార్కాపురం శాసనసభ్యులు కందులు నారాయణరెడ్డి కూడా సహకరించారు చంద్రబాబును కలిసిన వారిలో మండల దేశం నాయకులు, మాజీ పొదిలి పంచాయతీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# వీధి లైట్లు ఏర్పాటు



**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 9**

పోలినేనిపాలెం గ్రామంలో వీధి లైట్లు మరమత్తులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు గ్రామంలో తిరగాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యలు గుర్తించి మరమ్మతులకు గురైన వీధులైట్లను రిపేర్ చేసినట్లు సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి తెలిపారు. అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్దే లక్ష్యమని, గ్రామంలో ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని, ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదన్నారు.

# పిల్లలకి శంఖం వేణువు పణవ ఆనక్‌లో

# ప్రాథమిక ఉచిత శిక్షణ కార్యక్రమం









**దొనకొండ మార్చి 9 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ ఎస్ ఎస్ ప్రకాశం జిల్లా ఘోష వర్గ లో భాగంగా మన దొనకొండ గ్రామం లోనీ శ్రీ ఆనంద ఆశ్రమం లో 2 రోజుల పాటు చిన్న పిల్లలకి శంఖం, వేణువు, పణవ ,ఆనక్ లో ప్రాథమిక ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు నేర్పించడం జరిగింది. ప్రకాశం జిల్లాలోని పలు గ్రామాల నుండి పిల్లలు ఆనందాశ్రమానికి చేరుకోవడం జరిగింది , మార్కాపురం టౌన్, ఒంగోలు, గిద్దలూరు, పెద్దారవీడు, దోర్నాల, రాగసముద్రం, కలుజువ్వలపాడు ,దొనకొండ, కంకణాలపల్లి , వివిధ గ్రామాల నుండి 70 మంది దాకా శిక్షణ తీసుకోవడం జరిగింది . శిక్షణలో పాల్గొన్న వారికి , శిక్షణ తీసుకున్న చిన్నారులందరికి ఉచిత వసతి, ఉచిత భోజన సౌకర్యము శ్రీ ఆనంద ఆశ్రమం పూజ్యులు శ్రీ భైరవానంద స్వామీజీ వారు కల్పించడం జరిగింది. వారికి ఆర్ ఎస్ ఎస్ తరుపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాం. ధన్యవాదాలు.

# పేదల ప్రాణాలకు సీఎం. ఆర్. ఎఫ్ తో భరోసా

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 08**

సీఎం.ఆర్.ఎఫ్ తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చురుగ్గా సాగుతున్న పృదుల గిరి మరమత్తు పనులు








**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

ఈనెల 13న జరగనున్న పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల సందర్భంగా కొండకు వెళ్లే రహదారి పను లు జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చురుగ్గా జరుగుతున్నాయి కొండమీదకు వెళ్లే రోడ్డు అద్వానంగా ఉండటంతో, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు శ్రావణి వెంకటేశ్వర్లు ఆయా పనులను తన సొంత నిధులతో నిర్వహిస్తున్నారు పృదుల గిరి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్లకు వెళ్లేందుకు భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్డు మరమ్మతు పనులు చేయిస్తున్న శ్రావణి వెంకటేశ్వర్లు పలువురు అభినందిస్తున్నారు.

# గిద్దలూరు మండల యాదవ సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 9**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్, ప్రకాశం జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య యాదవ్, నంద్యాల శ్రీనివాసులు, రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య యాదవ్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో గిద్దలూరు మండలానికి సంబంధించిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గిద్దలూరు మండల అధ్యక్షులుగా నంద్యాల ఈశ్వరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బొంత శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ముత్యాల యల్లయ్య, ఓబులేష్, హరికృష్ణ, గంగుల పోలురాజు యాదవ్, ట్రెజరర్ గా నన్నెబోయిన కాశయ్య యాదవ్, కార్యదర్శులుగా రమణయ్య, రాజు, గిద్దలూరు మండల యూత్ అధ్యక్షులుగా మీసాల గోపాల్ యాదవ్, ప్రకాశం జిల్లా యూత్ అధ్యక్షులుగా మాధవ్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యవర్గం ఇప్పటి నుంచి రెండు సంవత్సరాల వరకు పదవిలో ఉంటుదన్నారు. అనంతరం యాదవ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా యాదవ మహిళ సోదరిమణులకు ఘన సన్మానం చేశారు. ఈ సమావేశంలో శ్రీమతి లలిత ,మాధవి మరియు ఇతర మహిళలు పాల్గొని సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పీరయ్య , కే.శ్రీనివాస్ యాదవ్ , నియోజకవర్గంలోని యాదవ సోదరులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల హృదయాల్లో వంగవీటి కి సుస్థిరస్థానం

## - మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 09**

బడుగు, బలహీన వర్గాల గుండెల్లో వంగవీటి మోహన రంగా ఎప్పుడూ ఉంటారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జయవరం గ్రామంలో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి డోలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈ గ్రామంలో కాపులు తక్కువ జనాభా ఉన్నప్పటికి వంగవీటి రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న దృఢ సంకల్పం చాలా మంచి సంకల్పం అన్నారు. రంగా మరణాంతరం కీర్తిప్రతిష్టలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాయి. ఆయన పేదల పట్ల అత్యంత అభిమానం కలిగి ఉండేవారని, పేదలు, కార్మికులందరిని చేరదీసి, వారికి అండగా ఉండేవారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఇప్పటికి కూడా ప్రజలు గుర్తించుకుంటారంటే ఆయన చేసిన నిస్వార్థ సేవలే నిదర్శనం అన్నారు. టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపు యువతకు స్వయం ఉపాధికి రుణాలిచ్చాం అని తెలిపారు. కానీ గత 5 ఏళ్లు జగన్ కాపు కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఆ లోటును పూడ్చుకుంటూ సంక్షేమాన్ని అందిస్తున్నామని, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏ పార్టీకి ఏ జిల్లాలో ఎవరికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి అనేది ఆ పార్టీల నాయకులు నిర్ణయిస్తారని, కార్యకర్తలు సహనం పాటించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## మహిళల శ్రమను ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలి

**యుటిఎఫ్ గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య**




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 9**

గిద్దలూరు లోని యుటిఎఫ్ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభను ఆదివారం జి విశ్రాంతమ్మ అధ్యక్షతన నిర్వహించారూ సభలో ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ ముర్రి పిచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ సంపద సృష్టికర్తల్లో స్త్రీ సగం అని ఆ సంపద సృష్టించే స్త్రీలకు కనీస హక్కులు అమలు చేయాలన్నారు. ఎంతోమంది మహిళాల పోరాటం ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనే ఒకరోజు వచ్చిందని పేర్కొన్నారు . ప్రధానంగా వివిధ ప్రభుత్వ రంగలలో పనిచేసే మహిళలకు కనీస వేతనం ఉద్యోగ భద్రత పనిగంటలు పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి తామస్ వివిధ సంఘాల నాయకులు పద్మ ,ఏ కుమారి, జోష్మిని , షేక్ సబీరా తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనను సందర్శించిన అడిసినల్ ఎస్పీ తిరుపతి పాండురంగ విఠలేశ్వర్ రావు




**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 9**

చంద్రశేఖరపురం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రం భైరవకోనలోని భైరవేశ్వర స్వామి త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని నగరేశ్వర స్వామిని బాపట్ల అడిషనల్ ఎస్పీ తిరుపతి పాండు రంగా విటలేశ్వర రావు రిటైర్డ్ రెవిన్యూ డివిజనల్ అధికారి నాగబాబు ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ సందర్శించి పూజలు చేశారు భైరవకోన ఆలయ కార్యనిర్వహణాధికారి డి వంశీకృష్ణ రెడ్డి ముప్పాళ్ల శ్యాంసుందర్ రాజు సూచనల మేరకు ఆలయ అర్చకులు అభిషేకం పూజలు,కుంకుమార్చన పూజలు చేసి దేవస్థానం శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్చక బృందం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు తల్లడిల్లుతున్న

# ఉపవాస దీక్ష పరులు

**ఉష్ణ వేడిమిని భరించలేక మసీదులలో సేద తీరుతున్న చిన్నారులు**

**తొమ్మిదో రోజుకు చేరిన ఉపవాస దీక్షలు.**

**ప్రతికూల వాతావరణాన్ని భరిస్తూ దీక్షలు కొనసాగిస్తున్న పెద్దలు చిన్నారులు.**

**శని ఆదివారాలు పాఠశాలలకు సెలవులు కావడంతో పెరిగిన చిన్నారుల సంఖ్య.**




**కొమరోలు పెన్ పవర్ మార్చి 9**

రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత వడగాడుపులకు రంజాన్ ఉపవాసా దీక్షపరులు తల్లడిల్లి పోతున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. దీనితో పురుషులు ,స్త్రీలే కాకుండా చిన్నారులు కూడా ఉపవాస దీక్షలు చేపట్టి కొనసాగిస్తున్నారు. అయితే గత నెల నుంచి ఎండలు అధికంగా ఉంటున్నాయి. ఇక మార్చి నెల ప్రారంభం నుంచే ఎండ తీవ్రత రోజుకు అధికమవుతున్నది. దీనికి తోడు వడగాడుపులు కూడా వీస్తున్నాయి. ఎండ తీవ్రతకు, వడగాడుపులకు ఉపవాస దీక్షలు చేపట్టిన పెద్దలే అల్లాడిపోతున్నారు. ఇక ఉపవాసా దీక్షలు చేపట్టిన చిన్నారులు మరింత తల్లడిల్లి పోతున్నారు. ఈనెల 8,9 తేదీలలో శనివారం ,ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఉపవాసా దీక్షలు చేపట్టిన చిన్నారుల సంఖ్య పెరిగింది .మధ్యాహ్నం ఎండ తీవ్రతను భరించలేని చిన్నారులు మసీదులలో చల్లని ప్రదేశంలో సేదతీరుతున్నారు. కొందరు చిన్నారులు అలసిపోయి నిద్రకు ఉపక్రమిస్తున్నారు. అయినప్పటికీ అల్లా దయతో తాము చేపట్టిన ఉపవాస దీక్షలు కొనసాగిస్తామని చిన్నారులు ధీమాగా చెబుతున్నారు. ఈనెల రెండవ తేదీ ప్రారంభమైన ఉపవాస దీక్షలు ఆదివారం నాటికి ఎనిమిది రోజులు పూర్తి చేసుకొని సోమవారం 9వ రోజులో అడుగు పెట్టారు .ఇలాగే 30 రోజుల ఉపవాసా దీక్షలు ఎలాంటి అవరోధాలు, ఆటంకాలు లేకుండా కొనసాగించే శక్తి సామర్థ్యాలు, సౌకర్యం కల్పించాలని అల్లాను ప్రార్థిస్తున్నారు .ఇఫ్తార్ సమయాలలో ముస్లిమేతరులు ఉపవాస దీక్షపరులకు పళ్ళు, స్వీట్లు అందిస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారు.

## గునుపూడి ఆధ్వర్యంలో చురుగ్గా సాగుతున్న కోనేరు ఆధునీకరణ పనులు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

పొదిలి పట్టణంలోని నిర్మ మహేశ్వర స్వామి ఆలయ కోనేరు ఆధునీకరణ పనులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో చురుగ్గా జరుగుతున్నాయి శిథిలావస్థకు చేరుకొని ఉన్న కోనేరు ను ఆధునీకరణ చేసి ఈనెల 13న తెప్పోత్సవం నిర్వహించాలనే సంకల్పంతో గునుపూడి నేతృత్వంలో కొన్ని రోజులుగా కోనేరు ఆధునీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు ఆయా పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నారు అలాగే తెప్పోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ఆదివారం నాడు ఆలయ కమిటీ సభ్యులు మార్కాపురం లోని ఎమ్మెల్యే కందుల స్వగృహానికి వెళ్లి, మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వానించారు కందులను కలసి ఆహ్వానించిన వారిలో గునుపూడి భాస్కర్, వరికుంట్ల అనిల్ కుమార్, సామి రాజా, ఒగ్గు వెంకటరామయ్య, తదితరులు ఉన్నారు

## ప్రజా అధ్యయన చైతన్య యాత్రను జయప్రదం చేయండి -సిపిఎం పార్టీ




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 9**

సిపిఎం పార్టీ గిద్దలూరు నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల విస్తృత సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో టి ఆవులయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఊస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని వెనుకబడ్డ ప్రకాశం జిల్లాకు పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని వెలుగొండ ప్రాజెక్టును పూర్తికి 2000 కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా ప్రజా చైతన్య అధ్యయన యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ఎక్కడికక్కడ సచివాలయం , ఎమ్మార్వో కార్యాలయం మున్సిపల్ కార్యాలయాలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలియజేయాలని సిపిఎం నాయకులు టి తిరుపతిరావు తెలిపారు. సమావేశంలో సిపిఎం నాయకులు డి తామస్, వై సింగరయ్య ,ఎస్.కె అన్వర్ ,డి రంగయ్య ,పూర్ణ ,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రెటరీగా సిరిగిరి గోపాల్ రెడ్డి



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 9**

మండలంలోని మాలపాడు గ్రామానికి చెందిన సిరిగిరి గోపాల్ రెడ్డికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రెటరీ నియమించారు. గోపాల్ రెడ్డికి మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రెటరీ నియమించినందుకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు చేవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి నా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వైసీపీ పార్టీ పూర్వ వైభవానికి కలిసికట్టుగా కృషి చేద్దాం..

### వైకాపా కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహా




**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 9**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కలిసికట్టుగా కృషి చేద్దామని మండల వైసీపీ కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహ అన్నారు. ఆదివారం స్థానిక మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో నూతన మండల, గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా వైసీపీ కన్వీనర్ అనుమోలు లక్ష్మీనరసింహ మాట్లాడుతూ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే రోజుల్లో వైకాపా విజయం సాధించవచ్చునని చెప్పారు . అనంతరం 13 విభాగాలకు సంబంధించి ఒక్కొక్క విభాగానికి 13 మంది చొప్పున కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం కార్యకర్తలు నాయకులు నూతనంగా ఎన్నికైన మండల వైసీపీ కన్వీనర్ అనుములు లక్ష్మీ నరసింహను చాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, కట్టా హనుమంతరావు , కాకు వెంకటస్వామి, నల్లమోతు చంద్రమౌళి, ఇరపని అంజయ్య, అనుమోలు సుబ్బారావు , అనుమోలు, రాంబాబు, గంగాడి మాధవ, మద్దాలి రామారావు, నాగిరెడ్డి శివరామిరెడ్డి, గుత్తా గోపి, చుండి ఎంపీటీసీ సభ్యులు చౌడబోయిన యానాది, అమ్మ పాలెం సర్పంచ్ చెన్నిబోయిన ఓబుల కొండయ్య , పెయ్యల మల్లికార్జున, యాళ్ళ శివకుమార్ రెడ్డి వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి స్వామిని కలిసిన ఆర్టీసి ఆర్ యం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 08**

ఒంగోలు ఆర్టీసి రీజనల్ మేనేజర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె. వెంకట్రావు ఆదివారం నాడు తూర్పునాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు.



# శీలంవారిపల్లిలో వైభవంగా నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 9**

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ విమాన శిఖర గరుడ ధ్వజస్తంభ ప్రతిష్ట రాజగోపుర ప్రతిష్ట మహా పూర్ణహుతి కుంభ ప్రదక్షిణం జీవ కళావాహనం గోదర్శనం కుంభ దర్శనం కన్యాదర్శనం నీరజనం సర్వదర్శనం మహోత్సవ కార్యక్రమంలు ఘనముగా నిర్వహించారు వేదమంత్రాలు నడుము ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది వేద పండితులు వేదమంత్రాలు నడుమ పూజా కార్యక్రమాలను టీటీడీ గోల్డ్ మెడలిస్ట్ శ్రీమాన్ నారాయణం వెంకట రమణ దీక్షితులు బృందంచే విజయవంతంగా పూర్తి చేశారు అదేవిధంగా గ్రామంలోని గ్రామస్తులు బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు సుప్రభాత సేవతో ప్రారంభించి వేద పండితులు నవగ్రహ పూజతో పాటు హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు విగ్రహ ప్రతిష్ట రాజగోపుర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము ఘనంగా నిర్వహించారు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నాదస్వర మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కంకణ ధారణ నూతన యజ్ఞోపవిత సమర్పణ జిలకర్ర బెల్లం మాంగళ్య ధారణ తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు భక్తులకు వేద ఆశీర్వచనాలు శేష



వస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు విజయ దంపతులు కుమారుడు సాయి అభినయ్ భార్గవి దంపతులు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష



**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

విద్యార్థులు చట్టాల పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి ప్రత్యూష చెప్పారు ఆదివారం నాడు పట్టణంలోని ఎస్ సి బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి ప్రత్యుష మాట్లాడుతూ విద్యార్థినులకు వివిధ అంశాలను, చట్టాల గురించి అర్థమయ్యే రీతిలో వివరించారు విద్యార్థినులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు ఏమైనా సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా సహాయం పొందాలని న్యాయమూర్తి ప్రత్యుష సూచించారు.

# నేడే పొదిలిలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం

## పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

పొదిలిలో సోమవారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు చెప్పారు ఈ కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు పొదిలి డిపో పరిధిలోని గ్రామాల ప్రజలు రవాణా పరంగా ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా, వాటిని తమ దృష్టికి తీసుకుని రావాలని డిఎం శంకరరావు కోరారు అలాగే డిపో అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు కూడా అందజేసి సమస్త అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు తమ మొబైల్ నెంబర్ 99 59 22 57 0 0 కు ఫోన్ చేసి తమ సమస్యల్ని, ఇబ్బందులను ప్రయాణికులు, ప్రజలు తీసుకొని రావాలని డిపో మేనేజర్ సుందరరావు సూచించారు.

# బ్రాహ్మణ అన్నదాన సమాజ నూతన అధ్యక్షులుగా చలపతిరావు



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 9**

మండలంలోని చెన్నిపాడు గ్రామ మందలి శ్రీశ్రీశ్రీ గంగా సర్వమంగళంబా సమేత శ్రీ సంగమేశ్వర క్షేత్రమందలి బ్రాహ్మణ అన్నదాన సమాజ నూతన పాలకవర్గం ఆదివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా ముదివర్తి వేంకటా చలపతిరావు ఉపాధ్యక్షులుగా బద్ధిపూడి ఆదినారాయణ, రామచంద్రుని మల్లికార్జునరావు మహిళా అధ్యక్షురాలిగా శ్రీమతి సింగరాజు ఉషారాణి మహిళా ఉపాధ్యక్షురా లి గా శ్రీమతి రామచంద్రుని హిమ కామాక్షి , ప్రధాన కార్యదర్శిగా మారెళ్ళ కృష్ణమూర్తి , సహ కార్యదర్శిగా గణపతిరాజు వెంకట మాల్యాద్రి మహిళా సహకార కార్యదర్శిగా శ్రీమతి పొన్నలూరి సౌజన్య కోశాధికారిగా పొందూరి మురళీకృష్ణ , సహా కోశాధికారిగా మద్దాలి వెంకట సుబ్బరామయ్య ప్రమాణ స్వీకారం చేశారు. కార్యవర్గ సభ్యులుగా ముదివర్తి వెంకట శ్రీనివాసరావు చెన్నిపాడు, కొప్పరపు సుదానంద కందుకూరు, పైడిపాటి మారుతీ మోహన్ కనిగిరి, పవని వెంకట శివకుమార్ వేప గుంపపల్లి , సింగంపల్లి శ్రీధర్ రావు కందుకూరు, సాధు చలపతిరావు కనిగిరి,మారెళ్ళ భక్తేశ్వర సుబ్రహ్మణ్య వర ప్రసాదరావు కనిగిరి, కందనూరి శ్రీనివాసమూర్తి పెదచెర్లోపల్లి , అల్లూరి శివ నాగరాజు శర్మ చెన్నిపాడు. న్యాయ సలహాదారుగా మద్దాలి జగదీష్ ఎల్.ఎల్.బి ఆధ్యాత్మిక సలహాదారునిగా వాకాని శేషాచార్యులు అభివృద్ధి సలహాదారుగా టంగుటూరి సుబ్బారావు ఆర్థిక సలహాదారులుగా మన్నేపల్లి వరప్రసాద రావు శ్రీ పైడిపాటి నరసింహారావు, శ్రీకోవూరు గోపాలకృష్ణమూర్తి ఎంపిక అయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ముదివర్తి గోపాల్ సింగంపల్లి నాగేశ్వరరావు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ అన్నదాన సమాజం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం ప్రమాణం చేశారు.

# నివాస గృహాల మీద విద్యుత్ తీగలను తొలగించాలి

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 9**

నివాస గృహాల పైనుంచి వెళుతున్న విద్యుత్ తీగె లను తొలగించి ఇబ్బందులు తీర్చాలని మండలంలోని మిట్టపాలెం ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు. పామూరు నుంచి సిఎస్పురం విద్యుత్ సబ్ స్టేషన్ కు వచ్చే 33 కెవి విద్యుత్ లైన్ తీగెలు మిట్టపాలెం ఎస్సీ కాలనీ లో నివాస గృహాలపై నుంచి వెళుతున్నాయి. ఈ విద్యుత్ తీగెల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సిపిఎం పార్టీ నాయకుల ముందు కాలనీ ప్రజలు వాపోయారు. సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలు లో భాగంగా మిట్టపాలెం వాసులు సిపిఎం బృందానికి తమ సమస్యను వివరించారు. దాదాపు 30 సంవత్సరాల కాలం నుంచి ఈ సమస్య తో తాము తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. పెద్దగా గాలి వచ్చిందంటే గృహాలపై నిప్పులు పడుతుంటాయని దీంతో గాలి వాన వచ్చిన సమయంలో భయం భయంగా గడపాల్చి వస్తుందన్నారు. ఇరిగినేని తిరుపతి నాయుడు ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి ఇప్పటివరకు ప్రతి ఎమ్మెల్యేకు తమ సమస్యను విన్నవిస్తున్నామని, తమ పంచాయతీ సర్పంచ్ లు అందరికీ సమస్య గురించి చెప్పామని అయినా ఏ ఒక్క ఎమ్మెల్యే గానీ, ఏ ఒక్క సర్పంచ్ గాని తమ సమస్యను తీర్చలేదని కాలనీ కి చెందిన సూరి పోగు ఎర్రయ్య, బలబద్ర ఏసోబు లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పేదల సమస్యల గురించి పట్టించుకునే పరిస్థితులు లేవన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



# ఆరీజ్ అహమ్మద్‌ను ఘనంగా సత్కరించిన మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు





**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

పొదిలిలో ఆదివారం నాడు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరిజ్ అహ్మద్ ను మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు అలాగే ఆయనతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న చీరాల సివిల్ జడ్జి ఎస్ రెహనా, అమెరికా లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్ లను కూడా మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు సత్కరించారు అలాగే మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సమాజాభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు అందుకు స్పందించిన ఆ రీజ్ అహ్మద్ తోపాటు, న్యాయమూర్తి రెహనా, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్ తదితరులు మానవ త స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి కె ఎల్ల మందారెడ్డి, డైరెక్టర్లు జి శ్రీనివాసులు, కరీముల్లా బేగ్, బీవీ రెడ్డి, కిరణ్ మయి, సామంతపూడి నాగేశ్వరరావు, బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

## సీనియర్ ఐఏఎస్ అధికారి ఆ రీజ్ అహ్మద్

**పొదిలి, పెన్ పవర్ మార్చి 9**

విద్యార్థులు ఉన్నత స్థాయి జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పొదిలి పట్టణానికి చెందిన ఐఏఎస్ అధికారి, అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ఆరిజ్ అహ్మద్ చెప్పారు ఆదివారం నాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తో సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న ఆరీజ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు సంబంధించిన దిశ నిర్దేశ విధానాలను చెప్పారు ప్రతి విద్యార్థి కష్టపడే మనస్తత్వంతో ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకునేందుకు పాఠశాల విద్యా దశ నుండే పునాదులు వేసుకోవాలన్నారు క్రమశిక్షణతో కూడిన ప్రణాళిక బద్ధమైన విద్యను అభ్యసించడం ద్వారా తాము ఎంచుకున్న లక్ష్యాలను విద్యార్థులు చేరుకోవాలని ఆయన సూచించారు నేటి సమాజంలో ప్రముఖ మేధావులంతా నిర్దిష్ట లక్ష్యంతోనే కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకున్న వారేనని ఆయన గుర్తు చేశారు విద్యార్థులతో ఐఏఎస్ అధికారి ఆరీజ్ అహమ్మద్ నేరుగా మాట్లాడి వారి మనోభావాలను తెలుసుకుంటూ అవసరమైన సలహాలు సూచనలు అందించారు అనంతరం 1983, 84 జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి, విశ్రాంత ప్రిన్సి ఫాల్స్ తులసీదాసు, తారవాణి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ, ఎస్పీ కేపీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పశువుల దొంగలు అరెస్ట్ నిందితులకు రిమాండ్

## కేసును చాకచక్యంగా చేదించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర



**పెన్ పవర బ్యూరో బాపట్ల మార్చి 9:** కర్లపాలెం మండలం చింతాయ పాలెం గ్రామంలో ఈ నెల మూడో తేదీన జరిగిన పశువుల దొంగతనం కేసును కర్లపాలెం ఎస్సై రవీంద్ర చేదించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చోరీ వివరాలను వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం కి చెందిన బైరబోయిన వెంకటేశ్వర్లు, అంబటి అనిల్, సాయిచంద్ అనే వ్యక్తులు నాలుగో తేదీన తెల్లవారుజామున నాలుగు గంటలకు కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో కాగిత ముక్కంటికి చెందిన మూడు గేదలు,వాటి దూడలను ఒక టాటా ఏసీ వాహనంలో ఎక్కించుకుని వాటిని ఎర్రగొండపాలెం పరిసరాల్లో ఉంచారు. ఫిర్యాది కాగిత ముకంటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర బాపట్ల ఎస్పీ, డి.ఎస్.పి, రూరల్ సీఐ హరికృష్ణ పర్యవేక్షణలో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను ఈనెల 9వ తేదీన ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం గ్రామంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీకి గురైన మూడు గేదలు వాటి దూడలు చోరీకి ఉపయోగించిన ఒక గ్లామర్ బైక్ ఒక టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించి చోరీ వివరాలను తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్సై రవీంద్ర వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డిఎస్పి కేసు విచారణ అధికారి ఎస్సై రవీంద్రను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ ఈ కేసు దర్యాప్తులో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, రూరల్ సీఐ హరికృష్ణ సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు కేసు వివరాలను వారికి తెలియజేస్తూ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీకి గురైన గేదెలను వాటి దూడలను చోరీకి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

### శౌర్యానికి ప్రతిరూపం ఛత్రపతి శివాజీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 9**

కర్లపాలెం మండలం చింతాయా పాలెం గ్రామం లో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అఖండ భారత సామ్రాజ్యమే లక్ష్యంగా మొగల్ చక్రవర్తులను ఎదురిం చి పోరాడిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ శౌ ర్యానికి ప్రతిరూపమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కీర్తించారు.మాతృభూమి పై శివాజీకి ఉన్న మక్కువ, ఆయనలోని దేశభక్తి, శత్రు వు ఎంతటి బలవంతులైన ఎదురించి పోరాడే ఆత్మ స్థైర్యం నేటియువతకు స్ఫూర్తిదాయకమన్నారు. అఖండ భారత సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని వెన్నువిరిచిన మరా ఠా వీరుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్మీ ఉద్యోగి గోపి కృష్ణ, కర్లపాలెం మండల జడ్పీటీసీ పిట్ల. వేణుగోపాల్ రెడ్డి, కర్లపాలెం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు భూపతి రావు, బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు







నక్కల వెంకటస్వామి దప్పలపూడి రాజశేఖర్ బాపట్ల కాలేజ్ అవార్డ్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం సీసాలు స్వాధీనం




**వేటపాలెం, పెన్ పవర్, మార్చి 09**

వేటపాలెం మండలం రామాపురం బీచ్ రోడ్ లో వాయల రాంబాబు అనే వ్యక్తి నడుపుతున్న కూల్ డ్రింక్స్ షాపుపై చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ ఆదివారం మెరుపు దాడి చేయగా 14 మద్యం సీసాలు దొరికాయి. వాటిని స్వాధీన పరుచుకొని ముద్దాయిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. తన పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరూ బెల్టు దుకాణాలు నడపరాదని, నిఘా పెట్టి నిరంతరం దాడులు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 9:** చిలకలూరిపేట నాదెండ్ల, చిలకలూరిపేట మండలాలకు చెందిన 34 మంది పేదలకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం తన నివాసంలో సీ.ఎమ్.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులు పంపిణీ చేశారు. రూ. 37,14,870 ల విలువైన చెక్కుల్ని లబ్ధిదారులకు స్వయంగా అందించిన ఆయన, గత ప్రభుత్వం సీ.ఎం.ఆర్.ఎఫ్ సహాయాన్ని పూర్తిగా నిలిపివేయడంతో, అనారోగ్యంతో బాధపడే లక్షలాది పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సకాలంలో నాణ్యమైన వైద్యం అందక మరణాలు సంభవించినా గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ గురించి ఏమాత్రం ఆలోచన చేయకపోవడం విచారకరమని పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, తదితులున్నారు.

# అరోగ్య సలహాలు, వేసవి కాలంలో వచ్చే వ్యాధులు అనారోగ్య సమస్యలతో జాగ్రత్తలు...!

### ఆరోగ్య అవగాహన కర్త జోరిగే సైదా కోటేశ్వరరావు



**పెన్ పవర బ్యూరో బాపట్ల మార్చి 9:** వ్యాధులు వంటి సమస్యలు వేడికి సంబంధించిన ప్రతికూల ప్రభావాలుగా కనిపిస్తాయి. వేసవి కాలంలో ఎక్కువగా వచ్చే ఆరోగ్య సమస్యలు

**1.డీహైడ్రేషన్ – వడదెబ్బ**

అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది, దాంతో శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ లోపించి అలసట, తలనొప్పి, వడదెబ్బ వచ్చే అవకాశం ఉంటుంది.ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడే కాకుండా, తగినంత నీరు తాగకపోయినా డీహైడ్రేషన్ సమస్య ఏర్పడుతుంది.

**2,ఆస్తమా –ఊపిరితిత్తుల సమస్యలు**

వేసవిలో గాలి పొల్యూషన్ ఎక్కువగా ఉండడం వల్ల ఆస్తమా శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం అవుతాయి.ధూళి, పొగ, పొల్యూషన్ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండటాన్ని నివారించాలి.ఆస్తమా ఉన్నవారు తమ వెంట ఇన్హేలర్ %ఇ% మెడిసిన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలి.

**3,చర్మ సమస్యలు – అలర్జీలు**

చెమట అధికంగా కారడం వల్ల చర్మం మురికితో ముడిపడి ఫంగల్ ఇన్ఫెక్షన్లు, రాషెస్ ఏర్పడతాయి.శోభి మచ్చలు (తినియా వెర్సికలర్) వేసవిలో అధికంగా ప్రబలతాయి.యూవీ రేడియేషన్ కారణంగా చర్మం కమిలిపోవడం, సన్‌బర్న్, మచ్చలు ఏర్పడే ప్రమాదం ఉంది.

**విరేచనాలు– కలరా.**

వేసవిలో భోజనం త్వరగా పాడవడం, నీటి కాలుష్యం పెరగడం వల్ల విరేచనాలు, కలరా వంటి సమస్యలు వస్తాయి.రహదారి పక్కన ఉన్న ఆహారం, కలుషితమైన నీరు తాగడం వల్ల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది.

**మూత్రనాళ ఇన్ఫెక్షన్లు – కిడ్నీ సమస్యలు**

వేసవి జాగ్రత్తలు నివారణ చర్యలు రోజూ కనీసం 3–4 లీటర్ల నీరు తాగాలి. ఒకసారి ఉడికించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు తాగాలి. పొడిగా, వేడిగా ఉండే ఆహారాన్ని తగ్గించి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. పొల్యూషన్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్క్ ధరించడం ఉత్తమం. పొడిపోతే ఊపిరితిత్తుల సమస్యలున్నవారు వైద్యుల సూచనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎక్కువ నీరు తాగాలి, ఎక్కువ ఉప్పు ఉన్న ఆహారాన్ని తగ్గించాలి. ఎండలో ఎక్కువసేపు ఉండడం వల్ల సన్‌బర్న్, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి, కాబట్టి సన్‌స్క్రీన్ వాడడం, హాట్ టైమ్‌లో బయటికి వెళ్లకుండా ఉండటం మంచిది. హైడ్రేటింగ్ ఫుడ్స్ (కాకర, దోసకాయ, ముజ్జిగ, కొబ్బరి నీరు) తినడం వల్ల వేడి తగ్గుతుంది.

**"ఆరోగ్యమే మహాభాగ్యం"**

వేసవిలో ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సరైన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండండి.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రంజాన్' మాసం విశిష్టత: మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ





**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 9**

ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెలగా భావించి ఆచరించేది , రంజాన్ మాసం, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రంజాన్' మాసం విశిష్టత.అని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ అన్నారు ,శనివారం నాడు పట్టణంలోని 7వ వార్డు పరిధిలోనీ ,కుమ్మరి కాలని నందు గల ఫజల్ మసీదు వద్ద రంజాన్ మాసం లో ఉప వాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ను ఆయన ఏర్పాటు చేశారు, ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ఇఫ్తార్ విందును స్వీకరించారు ,అనంతరం సర్వ మానవ వాళి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ఈ సందర్భంగా చైర్మన్ రఫానీ మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలు ఆకలి బాధని పరిచయం చేసి, మనలో సహనం పెరిగేందుకు ఎంతగానో ఉపయోగపడతా యని మానవత్వానికీ, త్యాగానికీ రంజాన్ పండగ ప్రతీక అని తెలిపారు,ఏ పండగైనా ఓ గొప్ప ఉద్దేశంతోనే జరుపుకుంటాం. ఎంత గొప్ప ధనవంతుడైనా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో పాల్గొనాల్సిందే. ఆకలి బాధను అనుభవించా ల్సిందే. అన్ని సంపదల కంటే మానవత్వం, మంచితనమే అత్యంత విలువైన సంపదలనే గొప్ప సందేశం రంజాన్ పండగలో ఇమిడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ బాషా.పట్టణ టీడీపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అల్లాబక్షు (స్వాతి డిజిటల్),పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి,జిల్లా మైనార్టీ సెల్ నాయకులు షేక్ రసూల్,సయ్యద్ వహాబ్,అబ్దుల్ మజీద్,ముల్లా కరిముల్లా, ఎస్ , ఎమ్, సుభాని, టీడీపి నాయకులు షేక్ అజారుద్దీన్, అబ్దుల్ రజాక్,వేట పాలెం సుభాని, మున్నింగి రత్న రెడ్డి, జంగా వినాయక రావు, అరే మల్లి, గొట్టిపాటి బాబు, టి,ఎన్,ఎస్, ఎఫ్, రాష్ట్ర నాయకులు షేక్ జాకీర్,తెలుగు యువత నాయకులు షేక్ కరిముల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ వలెటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ మౌలాలి, 7వ వార్డు టీడీపి నాయకులు షేక్ బాజీ, ఇమామ్,షేక్ బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం నా అదృష్టం

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి -150 ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు పంపిణీ.**

**ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం: ఎంపీ**

**వి.పి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఎంపీకి ధన్యవాదములు: ఎమ్మెల్యే.**





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 09:**

వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ళు ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంలో ఆదివారం ఉదయం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఉన్న సుమారు 150 మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఆదివారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా సంవత్సరాల నుంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీ వేమిరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని కోరారని, తమ సభ్యులు ఆయా గ్రామాల్లో పర్యటించి త్వరలో వాటర్ ప్లాంట్ లు ఏర్పడే విధంగా కృషి చేస్తారని మరియు వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా ట్రస్ట్ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఆత్మకూరు నియోజకవర్గం లో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో పేద వికలాంగులు ఎవరన్నా ఉంటే, వారు



మీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే అటువంటి వారికి కూడా ట్రై సైకిళ్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. వీపీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంపీ గారికి మరియు నియోజకవర్గంలో వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేస్తున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలు మరియు లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఫౌండేషన్ ద్వారా కుల, మత, పార్టీలకు అతీతంగా పేద పిల్లలను చదివించటం, నిరుద్యోగులకు బాసటగా వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పువ్వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్, ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, చిత్తారి మల్లికార్జున, పొట్టేళ్ల మురళి, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు మరియు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంత చెన్నంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ**



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 9**

చంద్రశేఖరపురం మండలం లోని గుంత చెన్నంపల్లి గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బలబద్ర శ్రీను మాదిగ గ్రామ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభుదాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలబద్ర రవి మాదిగ బలబద్ర రాంబాబు మాదిగ వార్ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను నిర్మించి ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జెపి రాజు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితముగా ఏబిసిడిలో వర్గీకరణని ఈ నెలలో వర్గీకరణ సాధించుకునే దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు ఈ ఉద్యమంలో అందరూ పాల్గొని అమరులైన మాదిగ అమరవీరులకు జోహార్లు అని వారిని స్మరించుకోవటం జరిగినది ఈరోజు గుంత చెన్నంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా నిర్మించాలని మండల అధ్యక్షులు బలబద్ర శీను మాదిగ గ్రామ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభుదాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ జెండాను నిర్మించుకొని గ్రామంలో ఎమ్మార్పీ జెండా ఎగరేయటం ఎంతో సంతోషకరంగా ఉందని మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకుంటున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో బలబద్ర రమేష్ పత్రా నారాయణ చిన్నబాబు కేశవరపు ఆదాము లక్కి పోగు ఆంటోనీ లక్కీ పోగు భాస్కర్ బలబద్ర శిఖామణి గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలలో పాల్గొన్న నాయకులు





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 9**

చంద్రశేఖరపురం మండలం శీలం వారి పల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మరియు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి కి గ్రామ ప్రజలు ఆలయ పెద్దలు స్వాగతం పలికారు వేద పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు కుటుంబ సభ్యులు ఆలయ పెద్దలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి లను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.


# టీం ఇండియా విజయం సాధించాలని కోరుతూ క్రికెట్ అభిమానుల ప్రత్యేక ప్రార్థనలు

**ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుని విజేతగా తిరిగి రావాలని ప్రార్థనలు.**

**న్యూజిలాండ్ చేసిన 251 పరుగుల లక్ష్యాన్ని ఇండియా టీం సునాయాసంగా ఛేదిస్తుందని ఆకాంక్ష.**

**కోహ్లీ రోహిత్ శర్మలపై ఆశలు పెంచుకున్న క్రికెట్ అభిమానులు.**

**టీవీలకు అతుక్కుపోయి క్రికెట్ మ్యాచ్ నిరీక్షించిన అభిమానులు**



**కొమరోలు పెన్ పవర్ మార్చి 9**

షార్జాలో జరుగుతున్న ఛాంపియన్ ఫైనల్ పోటీల్లో ట్రోఫీ సాధించి విజయ గర్వంతో టీమిండియా భారతదేశానికి తిరిగి రావాలని కోరుతూ క్రికెటర్ అభిమానులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. సదరు మ్యాచ్ను తిలకించేందుకు క్రికెట్ అభిమానులు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి టీవీలకు అతుక్కుపోయారు. ఇటీవల జరిగిన పోటీలలో వరుస విజయాలతో దూకుడు మీద ఉన్న టీమిండియా ఫైనల్ మ్యాచ్లో కూడా న్యూజిలాండ్ పై విజయం సాధించాలని ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుని విజయ గర్వంతో దేశానికి తిరిగి రావాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ మసీదులు ,దేవాలయాలు, చర్చిలలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం జరిగిన మ్యాచ్లో న్యూజిలాండ్ జట్టును ఇండియా బౌలర్లు కేవలం 251 పరుగులకే కట్టడి చేశారు. మంచి పట్టు మీద ఉన్న టీమిండియాకు 252 పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదని, సునాయాసంగా లక్ష్యాన్ని చేదిస్తారని క్రికెట్ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, గిల్ పై పూర్తి ఆశలు పెంచుకొని వారు సెంచరీలతో చెలరేగ గలరని ఆశిస్తున్నారు. ఇక మిగిలిన బ్యాట్స్మెంట్స్ కూడా చక్కగా రాణించి ఇండియాకు విజయం సాధించి పెట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆదివారం జరిగిన మ్యాచ్లో భారత జట్టు 15 ఓవర్లకు ఎలాంటి వికెట్ నష్టపోకుండా 93 పరుగులు చేయగా రోహిత్ శర్మ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని 65 పరుగులతో ఉండగా 23 పరుగులతో అజయంగా ఆటను కొనసాగిస్తూ, న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నారు .16 ఓవర్ ముగిసే సమయానికి రోహిత్ శర్మ, గిల్ 100 పరుగుల భాగస్వామ్యాన్ని పూర్తి చేశారు. రోహిత్ శర్మ గిల్ చెలరేగి ఆడుతున్నందువల్ల విజయం ఇక లాంచనమేనని క్రికెటర్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆనంద ఉత్సవాలను పంచుకుంటున్నారు. వచ్చిందో ఓవర్లో గిల్ అవుట్ కావడంతో రోహిత్ శర్మ క్రీజ్ లోనికి రావడంతో అభిమానులు హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. అయితే ఒక్క పరుగు చేసిన విరాట్ కోహ్లీ ఎల్బీడబ్ల్యు రూపంలో అవుట్ అయి, వెను తిరగడంతో అభిమానులు తీవ్ర నిరాశ గురి అయ్యారు.




# శ్రీ నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 9**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామం లో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి వారి మూల విరాట్ ను వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పంచామృతాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి నివేదించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# జిల్లాలో పీ-4 సర్వేని పక్కాగా చేపట్టాలి..

- వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తరాదు..
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 9 :** మార్చి 8 నుంచి జిల్లాలో ప్రారంభమైన పీ-4 సర్వేను ( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్నర్ షిప్ ) పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 2 లక్షల 65 వేల గృహాలకు సర్వే చేయాల్సి ఉన్నందున, ప్రతి అధికారి పక్కా ప్రణాళికతో ప్రతి రోజూ సర్వే చేయాలని అన్నారు. పీ4 సర్వేపై ఇప్పటికే శిక్షణ కార్యక్రమం నిర్వహించినందున, ఎటువంటి అనుమానాలకు తావులేకుండా జాగ్రత్తగా చేయాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు వారి వృత్తుల రీత్యా ఉదయమే బయటకు వెళ్ళి, సాయంత్రం తిరిగి వచ్చే అవకాశం ఉన్నందున, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వేను చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇళ్లు పేదరికాన్ని అధిగమించి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ విధానం అవలంభించనుందని అన్నారు. కావున ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో ఒక్కొక్కరూ రోజుకు కనీసం 90 వరకు సర్వేలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జూన్ మాసాంతం వరకు పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను ఇప్పటినుంచే తీసుకోవాలని హితవు పలికారు. ప్రతీ ఎం.పీ.డి.ఓ, కమిషనర్ వారి పరిధిలోని నీటి కొళాయిలు, బోర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలు ఉన్న చోట తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేసారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో అవసరమైతే బోర్లు వేయడం, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. పురపాలక పరిధిలో కొత్తగా ఏర్పడిన కాలనీలకు కూడా తాగునీటి సరఫరా కావాలని వివరించారు. ప్రతీ వారం తాగునీటి పరీక్షలు జరిపి రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. స్వచ్ఛంధ సంస్థలు, దాతల సహకారంతో ఎక్కడికక్కడ చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 11గంటల తరువాత ఆకతాయిలు సంచరిస్తే చర్యలు తప్పవు









- సహేతుకమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు పట్టణాల్లో తిరిగితే టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- జిల్లా వ్యాప్తంగా జనవరి నుండి ఇప్పటి వరకు 850 మందిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కౌన్సిలింగు నిర్వహించిన పోలీసు అధికారులు

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, విజయనగరం మార్చి 09:** జిల్లాలో సహేతుకరమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు బహిరంగంగా తిరిగిన వారిపై కేసులు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదివారం హెచ్చరించారు. రాత్రి సమయాల్లో గస్తీ, పెట్రోలింగు నిర్వహించే నమయాల్లో పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని, అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విజయనగరం పట్టణంలో రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు, కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, దాసన్నపేట రైతు బజార్, రింగు రోడ్డు, కొత్తపేట, ఐస్ ఫ్యాక్టరీ, జమ్ము, విటి అగ్రహారం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం మున్సిపాల్టీల్లో కొన్ని ముఖ్య ప్రాంతాల్లోను పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు, షాపులు, టిఫిన్ బండ్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకొంటూ, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగించినా, సహేతుకరమైన కారణాలు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో సంచరించిన వారిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతోపాటు, వారిని పోలీసు స్టేషనుకు తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించి, కౌన్సిలింగు నిర్వహిస్తున్నామన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు రాత్రి గస్తీల్లోను, పెట్రోలింగు నిర్వహించడంలో మౌళికమైన మార్పులను చేపట్టారు. రాత్రి పెట్రోలింగు, గస్తీ విధులకు వెళ్ళే పోలీసు సిబ్బందికి సంబంధిత పోలీసు అధికారులు సమావేశమై, రాత్రి గస్తీలో నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి దిశా నిర్ధేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా బీటు పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాయింటు పుస్తకాలుగల ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించే విధంగా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా, ఆయా బీటు పరిధిలో నివసించే హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కదలికలను గమనించాలని, ఆయా వివరాలను బీటు పుస్తకంలో నమోదు చేయాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించి, వారి వేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరంతో చెక్ చేయాలని, వారి నేర చరిత తెలిసిన తరువాతనే వారిని విడిచిపెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ వెంట తప్పనిసరిగా టార్గెట్స్, విజిల్స్, లాఠీలను తప్పనిసరిగా తమవెంట తీసుకొని వెళ్ళాలన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పెట్రోలింగు తిరిగే వాహనాలను, బీటు పర్యవేక్షణ అధికారులను నిరంతరం రాత్రుళ్ళు అప్రమత్తం చేయాలని పోలీసు కంట్రోల్ రూం సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అంతేకాకుండా, అవసరమైన సమయాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు కారణాలు లేకుండా రాత్రి 11గంటల తరువాత సంచరించే వారిపై జిల్లా వ్యాప్తంగా 845 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# జర్నలిస్టులకు వృత్తిపరంగా రక్షణ కల్పించాలి





- జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు మంజూరుకు గంట దృష్టికి
- జర్నలిస్టులపై దాడులకు దిగడం సరికాదు
- గాజువాకలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు

**భీమిలి, పెన్ పవర్, 9 :** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభు త్వం ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు మంజూరు చేయా లని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫె డరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతు మహంతి నారాయణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మధురవాడలోని జాతరలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మధురవాడ యూనిట్ 2025కు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా నారాయణ్ మాట్లా డుతూ జర్నలిస్టులకు వృత్తిపరంగా రక్షణ కల్పిం చాలని,పింఛన్లు, అక్రిడేషన్లు, బీమా సౌకర్యం ఏర్పరచాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ పట్నం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు మాట్లాడుతూ మధురవాడ, ఆనందపురం,భీమిలి ప్రాంత జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అదేవిధంగా మధురవాడ ప్రెస్ క్లబ్ కు కూడా స్థలం కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఏపీడబ్ల్యూజే ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.రవికుమార్ మాట్లా డుతూ వార్తలు రాసే జర్నలిస్టులపై దాడులకు దిగడం సరికాదని ఇటీవల గాజువాకలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఫెడరేషన్ జాయింట్ సెక్రెటరీ గొడబ రాంబాబు ఇంటిపై కొందరు దుండగులు దాడి చేయడం దానిపై దువ్వాడ పోలీస్ స్టేషన్లో కృష్ణ నమోదు చేశా మని దోషులను తక్షణం అరెస్టు చేయాలన్నారు. త్వరలో రాష్ట్ర మహాసభలు విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.ఆనంద్ తన స్వాగ త ఉపన్యాసంలో మధురవాడ ఏరియాలో జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిం చారు. మార్చి 28న విశాఖపట్నంలో నిర్వహి స్తున్న ఉగాది సంబరాల్లో జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని పిలుపునిచ్చా రు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బొక్కా త్రిమూర్తులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశా ధికారి బి. సీతారామమూర్తి,ఫెడరేషన్ ప్రతినిధు లు నెలరాజు, రాజారావు, శ్రీహరి, గణేష్, సాయి గుణ, రంజన్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అరకు పార్లమెంట్ స్థానాన్ని రెండు పార్లమెంట్ స్థానాలుగా చేసి గిరిజనులకు రిజర్వు చేయాలి..



**కురుపాం, పెన్ పవర్,మార్చి -9,** ప్రస్తుతం ఏడు అసెంబ్లీ స్థానాలతోభౌగోలికంగా పాలనకు ఇబ్బందిగా ఉన్న అరకు పార్లమెంట్ స్థానాన్ని డీ లిమిటేషన్ లో రెండుగా ఒకటి మన్యం జిల్లా పార్వతీపురం పార్లమెంట్ గా మరొకటి అల్లూరి జిల్లా అరకు పార్లమెంట్ గా రెండుగా విభజన చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసారు.

ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.

అలాగే రెండు స్థానాలు గిరిజనులకు రిజర్వ్ చేయాలని అన్నారు.

అలాగే గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర శాఖ కార్యాలయం విశాఖపట్నం లో ఏర్పాటు చేయాలని అన్నారు. అప్పుడే అధికంగా గిరిజనులు ఉన్న ప్రాంతంకావడంతో గిరిజనులకు పాలన చేరువ అవుతుందని తెలిపారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన హుకుంపేట సర్పంచ్ సమ్మెడ పూర్ణిమ






**పెన్ పవర్ అల్లూరి జిల్లా హుకుంపేట మార్చి 09:** హుకుంపేట పంచాయతీ దాలిగుమ్మడి గ్రామం లో ఏప్రిల్ నెల లో జరిగే ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంకు గాను జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.. ఈ క్రికెట్ టోర్నమెంట్ ని హుకుంపేట పంచాయతీ సర్పంచ్ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది... ఈ సందర్భంగా సర్పంచ్ పాల్గొన్నా ఇరు జట్ల కు అభినందనలు తెలిపారు... ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సోమేశ్ హుకుంపేట వైస్సార్సీపీ మండలం అధ్యక్షులు అనిల్,స్పోర్ట్స్ ఆర్గనైజషన్ సభ్యులు చిన్నయ్య, విష్ణు.టీచర్ మధు, పేసా కమిటీ సభ్యులు గణేష్, వెంకట్, గ్రామస్తులు తిలక్, రాము, మాలన్న తదితరులు పాల్గొన్నారు...

## వైభవంగా నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

- మూడో రోజు వైభవంగా హెూమాలు, సౌర, అరుణ,మంత్రాహనాలు,
- ఆదివాస హవనములు, సూర్య నమస్కారము లు, అష్టబంధన ,మర్దన కార్యక్రమాలు -





**భీమిలి, పెన్ పవర్, మార్చి 9 :** నగరంలోని మధురవాడ ,మిధిలాపురి ఉడా కోలని ,బింద్రానగర్,షిప్ యార్డు లే అవుట్ శ్రీశ్రీశ్రీ విజయగణపతి,ఏకశిల నాగాభరణ, శివలింగ ము,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి, శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునః ప్రతిష్టా మహెూత్సవములు ఘనంగా జరు గుతున్నాయి. బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మ,బ్రహ్మశ్రీ ఇప్పిలి సాయికిరణ్ శర్మ,బ్రహ్మశ్రీ అర్జింగి జగదీశ్వర్ ల పర్యవేక్షణ, నిర్వహణలో బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మ ఆధ్వర్యము లో 12 మంది వేద పండితులతో పునః ప్రతిష్టా మహెూత్సవములను మార్చి 7 నుండి ప్రారంభిం చిన సంగతి తెలిసిందే.ప్రతిష్టా మహెూత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం ఉదయం సుప్రభాతసేవ,వేదపారాయణ,హెూమములు, సౌర, అరుణ,మంత్రాహనాలు,ఆదివాస హవన ములు,సూర్య నమస్కారములు అనంతరం అష్టబంధన కార్యక్రమం, కన్నెపిల్లలచే డాక్టర్ మల్లంపల్లి భద్రకాళీ ఆధ్వర్యంలో మర్దన కార్య క్రమం తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరిపా రు .సాయంత్రం అర్చనలు, విశేష హెూమములు, కళా హెూమములు, శేష హెూమములు,పంచశ య్యాదివాసం, చతుర్వేద పారాయణ, అష్టదిగ్బ లి, వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణతోకార్యక్రమం ముగిసింది. మహెూత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు అనగా సోమవారం దీక్షాదారులచే యంత్ర విగ్రహ పూర్ణకలశ ప్రతిష్ఠ, విగ్రహ ఆవిష్కరణ, ప్రాణ ప్రతిష్ఠ , మహా పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం, అవబృత స్నానం,వేద ఆశీర్వచనం, పండిత సత్కారం జరుగునని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు.

మహెూత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు సోమవా రం జరుపబోయే విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో భక్తు లందరూ పాల్గొని శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ భ క్తులను కోరారు..

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- విద్య, ఉద్యోగ వ్యాపారాల్లో కూడా మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారు.





**పద్మనాభం. పెన్ పవర్, మార్చి 9** :ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ భలోపిత కార్యక్రమం వారు కురపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఎం విజయకుమార్ ఎంపీడీవో పద్మనాభం మండ లం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, మాట్లాడు తూ మహిళలందరూ ఆర్థిక అభివృద్ధి మహిళా సాధికారత, హక్కులు సాధించగలిగినప్పుడే వారు సంపూర్ణ మహిళాభివృద్ధి పొందగలరు. మొట్టమొదటిసారిగా 19వ శతాబ్దంలో మొదటి దశలో మహిళలు ఓటు హక్కును పొందేందుకు ఉద్యమించి, తదుపరి మగవారితో పాటు సమా న పనికి సమాన వేతనం ఈరోజు సాధించగలి గారు. అలాగనే విద్య, ఉద్యోగ వ్యాపారాల్లో కూడా మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారు. గ్రామాల్లో మహిళలు స్థానిక సంస్థల్లోనూ అలాగే చట్టసభల్లో కూడా మహిళా రిజర్వేషన్లు ద్వారా పరిపాలనలో భాగస్వామ్యం పొందాలని సూ చించిరి. అలానే పిల్లలను బాగా క్రమశిక్షణ తో పెంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తల్లి దండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు స్కూల్ హెచ్ఎం పి శ్రావణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం కాని సమాజం కానీ అభివృద్ధి చెందుతుందని అయితే మహిళ అభివృద్ధి అనేది ఒక విద్య ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. తదు పరి గ్రామానికి స్ట్రీట్ లైట్లు ఎండిఓ చేతుల మీదుగా మహిళా సంఘాలకు అందించారు .

ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం ప్రోగ్రాం మేనేజర్ కరోతు దుర్గరాజు, యానిమేటర్లు చందక జానకి, పోసర్ల మనీ మహిళలు పాల్గొన్నారు

## త్రిశక్తి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం



**గాజువాక :పెన్ పవర్ మార్చి08:**మహా విశాఖ నగరపాలక సంస్థ 87 వార్డు పరిధిలో లక్ష్మీపురం కాపు వీధిలో ఉన్న త్రిశక్తి అమ్మవారు ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి,87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవిరెడ్డి సూర్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు సిరిసపల్లి బాబురావు, ప్రెసిడెంట్ పెంటరావు,సింహాద్రి, బోర్ల కనకారావు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు ఇల్లు స్థలలు,ఇల్లు మంజూరు చేయాలి

- మార్చి 9 నుండి 25 వరకు జిల్లా చైతన్య అధ్యయనం యాత్ర
- ప్రజా చైతన్య అధ్యయన యాత్ర జిల్లాలో ప్రారంభంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస



**పాడేరు,పెన్ పవర్ మర్చి 09**.అల్లూరి జిల్లా ఇల్లు నిర్మాణానికి పేదలకు స్థలం కేటాయించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్ చేశారు.

పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా చింతలవీధి పంచాయితి లో సమస్యలపై స్థానికి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస మాట్లాడుతూ మార్చి 8 తేదీ నుండి 28 తేదీ వరకు గ్రామ పర్యటన నిర్వహించి ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి అర్జీలు సమర్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సభలు నిర్వహిస్తున్నాం అన్నారు. ఇల్లు స్థలం లేని పేదలకు ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు.పీఎం జన్మన్ స్కీం కింద ఇవి మంజూరు చేస్తున్న ఇళ్లకు యూనిట్ కాస్టు ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ఇల్లు లేని ప్రతి పేదలకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. త్రాగునీరు,పెన్షన్లు తదితర సమస్యలు తీవ్రంగా ఉందని అన్నారు.200ఎకరాలకు సాగునీరు అందించేందుకు చెక్ డ్యాం నిర్మాణం చెప్పటాలని, చెరువు లో మట్టి పూడిక తీయాలని ప్రజలు కోరారు. పి.ఎం కిసాన్ కొంత మంది కి ప్రభుత్వం రాయితీ అందడం లేదని,ఉపాధి పనులు ప్రారంభం తక్షణం చేయాలని , గతం లో రెండు వారం రోజులుగా పనులు చేసిన వారికి డబ్బులు చెల్లించలేదని అన్నారు .

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందరరావు,దాస్,పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు

# అమ్మ లా కంటికి రెప్పగా నర్సింగ్ సిబ్బంది





- మహిళలు ఎప్పుడు మహారాణులే
- మేనిఫెస్టోలో కూడా మహిళలకు తొలి ప్రాధాన్యత
- పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు
- మహోన్నత వ్యక్తులు నర్సింగ్ సిబ్బంది
- మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- కేజీహెచ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మర్చి 9:** సమాజంలో మహిళలు ఎప్పుడూ మహారాణు లు గానే నిలుస్తారని రా ష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితా అన్నారు.ఆదివారం ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షు రాలు గంగాభవాని, కార్యదర్శి వరలక్ష్మి ఆధ్వ ర్యంలో ఆంధ్ర మెడికల్ కళాశాల సమావేశ మం దిరంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం లో హెూం మంత్రి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఎప్పుడో మహా రానులగా నిలుస్తారన్నా రు. కన్న తల్లిదండ్రులు కూడా పిల్లలను చూసు కోలేని నేటి పరిస్థితుల్లో వృత్తి బాధ్యతలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన రోగులను అమ్మ లా కంటికి రెప్పగా చూసుకునే గొప్ప మహోన్నత వ్యక్తులు నర్సింగ్ సిబ్బంది ఆని వారి సేవలను కొనియాడారు. వారు అమ్మ లా అందించే సేవలు రోగికి ఎంతో మేలు చెకురు తాయన్నా రు. మహిళల లేకపోతే సమా జంలో పురుషుల పాత్ర ఏమాత్రం లేదని, ఆమె సేవల ను ఈ ఒక్కరోజు మాత్రమే కాకుండా నిరంతరం గుర్తిం చాల్సిన అవసరం ఉందన్నారు. యంత్రం లా పనిచేస్తూ ఎటువంటి జీతాన్ని ఆశించకుండా తల్లిలా కుటుంబ సభ్యుల కోసం, సమాజం కో సం పని చేస్తుందని మహిళల సేవలను ప్రశంసిం చారు. గతంలో మహిళల సాధికారత, ఓటు హ క్కుల కోసం కూడా పోరాటాలు చేయాల్సిన ప రిస్థితి ఏర్పడిందన్నారు. నేడు దేశ,రాష్ట్ర జనా భాలో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్య లో ఉన్నారని అన్నారు. నేడు ప్రభుత్వాలు కూ డా మేనిఫెస్టోలు తయారు చేసే సమయంలో మహిళలకు తొలి ప్రాధాన్యత ఇచ్చే అంశాలను పొందుపరుస్తున్నారని పేర్కొన్నారు. సమాజాన్ని గౌరవిస్తేనే మన బాధ్యతలను చట్టాలను పరి రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ప్రతి తల్లిదండ్రి పిల్లలను బాధ్యతగా, భద్ర తగా పెంచాలన్నారు. ఓవైపు ఇంటిని,మరోవైపు ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహి స్తున్న మహిళలను చూసి నేటి తరంలో ప్రతి ఒ క్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉం దన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆత్మ ధై ర్యంతో ముందుకు సాగాలని కోరారు. తమ తమ వృత్తుల్లో మహిళలు ధైర్యంగా ఉండాల న్నారు. నర్సింగ్ అసోసియేషన్కు సంబంధించి న అంశాలపై సీఎం చంద్రబాబుతో మాట్లాడి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుం టామన్నారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డ్లో కూడా సీసీ కెమెరాలు ఉండేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆస్పత్రి ఉన్నతాధికారులను ఆదే శించారు. మహిళలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ప్రవేశపెట్టిందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వశాఖ లో కూడా మహిళల రక్షణకై అంతర్గత కమిటీలు నియమించాలని అధికారులను ఆదేశించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నేడు సమాజం లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సైతం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూనే ఉన్నా రు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అమ్మలా సేవలం దించే నర్సింగ్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమ న్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి,ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర చైర్మన్ సీతమ్మ రాజు సుధాకర్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య దేవి, కేజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వాసవి లత, డిసిఎస్ ఆర్ ఎమ్ఓ డాక్టర్ మెహర్, ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ విశాఖ జిల్లా యూనిట్ అధ్య క్షురాలు టి.గంగాభవాని, కార్యదర్శి జివిఎస్ వరలక్ష్మి, కోశాధికారి వంశీ, వైస్ ప్రెసిడెంట్ ఎం. ఇందిర, కార్యవర్గ సభ్యులు, గ్రేడ్ వన్ నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి,ఏపీఎంఐడిసి ఈఈ నా యుడు, గ్రేటు నర్సింగ్ సూపర్డెంట్లు కల్పన మౌలి, సుగీతస్వర్ణలత, ఆసుపత్రికి చెందిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపలువురు టిడి పి,జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగానే ఉమ్మడి విశాఖ జిల్లా వ్యా ప్తంగా పలు ఆసుపత్రిలకు చెందిన రోగులకు ఉత్తమ సేవల అందజేసిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సును ఘనంగా సత్కరించారు.







# కిర్లంపూడిలో ఆదర్శ నర్సింగ్ హెూమ్ ప్రారంభం



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 9 :** మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ప్రముఖ వైద్యులు బి చంద్ర కిరణ్ బాబు, జ్యోతిర్మయి దంపతులచే నూతనంగా నిర్మించిన ఆదర్శ హాస్పిటల్ భవనాన్ని ఆదివారం ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు.



ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు , చంద్ర కిరణ్ బాబు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభించిన ఆసుపత్రి కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, పాఠంశెట్టి సూర్యచంద్ర, చంద్ర కిరణ్ బాబు సోదరుడు చంద్రమోహన్ స్నేహితులు అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు, గుబ్బల రాఘవ,గొడే బుజ్జి, దాడి కాశీ, దొడ్డి పైడిరాజు, ఎల్ఐసి బుజ్జి, పువ్వల స్వామి,గ్రంధి చిట్టి, ఉడతా అప్పారావు, కొట్టేటి వీరభద్రరావు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ



నాయకులు,దైవజనులు,డాక్టర్ చంద్ర కిరణ్ బాబు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమితోనే అభివృద్ధి సాధ్యం.

ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి పెన్ పవర్ మార్చి 9:** గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తాగునీరు, రోడ్లు వంటి ప్రధాన అవసరాలను యుద్ధప్రాతిపదికన తీర్చేందుకు తీవ్ర కృషి చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అన్నపర్తి మండలం రామవరం లో కూటం ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 21.35 లక్షలతో ఏర్పాటుచేసిన మూడు సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం గొడ్డు కాలువకు రిటైనింగ్ వాల్ నిమిత్తం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో



రామవరం గ్రామ సర్పంచ్ గిరడా గంగాభవాని, రాష్ట్ర సర్పంచుల సమాఖ్య మాజీ అధ్యక్షులు పడాల వెంకట్రామారెడ్డి, కర్రి శేషారత్నం, కుతుకులూరు సర్పంచ్



గొల్లు హేమ తులసి, చింత సురేష్ రెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, కొవ్వూరు వీర రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పద మరణం: హెూటల్ గదిలో మిస్టరీ!?



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఓ హెూటల్ గదిలో ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పదంగా మరణించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆమె మరణానికి సంబంధించిన అనేక అనుమానాలు తలెత్తుతుండటం, భర్త, పిల్లలు అమెరికాలో ఉండటం మరింత మిస్టరీగా మారింది. ఈ ఘటన గురువారం చోటుచేసుకోగా శనివారం వెలుగు చూడటం దీనిపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**ఈ మహిళ ఎవరు?**

సీతమ్మధారకు చెందిన 48ఏళ్ల ఈ మహిళ అమెరికాలో స్థిరపడ్డారు. విశాఖకు చెందిన డాక్టర్ శ్రీధర్ (52) కూడా అమెరికాలోనే స్థిరపడ్డారు. వీరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల మహిళ విశాఖకు రావటానికి కారణం ద్వారకానగర్‌లోని ఒక ప్రైవేటు స్థలాన్ని లీజ్ ఒప్పందం చేసుకోవడమే. శ్రీధర్ కూడా నెల క్రితమే విశాఖకు వచ్చి, హెూటల్ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆమె కూడా అదే హెూటల్ గదిలో ఉంటుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**శ్రీధర్ ఫిర్యాదు ఏమిటి?**

గురువారం మధ్యాహ్నం బాత్రూంలోని షవర్‌కు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లుగా శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు త్రీ టౌన్ సీఐ తెలిపారు. అయితే బాత్రూంలో ఉరి వేసుకున్న దాఖలాలు లేవని, ఆమె అనారోగ్యంతో మరణించినట్లు మరో స్టేట్ మెంట్ ఇచ్చారు. దీనిపై విచారణ జరిపే క్రమంలో డాక్టర్ శ్రీధర్ ఫోన్‌లో ఉన్న కొన్ని వీడియోలు బయటకు రావడం, వారిద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం అందడం మరింత అనుమానాస్పదంగా మారింది.

**ఆత్మహత్యా? హత్యా?**

ఈ పరిణామాల నేపథ్యంలో ఆమె మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నారా? లేక హత్యకు గురయ్యారా? అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పోస్టుమార్టం టైంకి శరీరం ఉబ్బిపోయి ఉండటంతో పాటు, దుర్వాసన వస్తోందని మార్చురీ వర్గాలు పేర్కొన్నాయి. మహిళ భర్త అమెరికా నుంచి విశాఖ రానున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మరణానికి గల అసలు కారణం తెలియనుంది. ఈ సంఘటన విశాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పోలీసులు ప్రస్తుతం ఈ కేసును లోతుగా విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చేదాకా ఏ విషయంపైనూ తుది నిర్ణయానికి రావడానికి వీలు లేదని పోలీసులు తెలిపారు. మహిళ మృతితోపాటు, ఆమెకు, శ్రీధర్ మధ్య ఉన్న సంబంధం, గొడవల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

దీనిపై పోలీసులు ఇప్పటివరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫస్ట్ ప్లేస్: ఏపీలో బీపీ కేసులు కోనసీమ జిల్లా.. షుగర్ లో క్రిష్ణా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో బీపీ పేషెంట్లు.. షుగర్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వీలుగా ఏపీలో మూడు సర్వేలు నిర్వహిస్తున్నారు. బీపీ.. షుగర్.. క్యాన్సర్ కు సంబంధించి ఏపీలో ఎంత మందిఇబ్బంది పడుతున్న వైనాన్ని గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఈ సర్వేల్లో రెండు సర్వేల ఫలితాలు వెలుగు చూశాయి. అందులో షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి.ఈ రిపోర్టు ప్రకారం ఏపీలో 14.73 శాతం మంది బీపీతో.. 11.78 శాతం మంది షుగర్ తోనూ బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. బీపీలో కోనసీమ జిల్లా మొదటిస్థానంలో ఉండగా.. షుగర్ వ్యాధిలో క్రిష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్లుగా గుర్తించారు. రాష్ట్రంలోని 18 ఏళ్లు దాటిన వారు 4.09 కోట్ల మంది ఉండగా.. వీరి నుంచి సేకరించిన సమాచారంతో ఈ వివరాలు బయటకు వచ్చాయి.ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ప్రశ్నావళి ద్వారా కుటుంబ సభ్యుల వివరాల్ని సేకరించి.. పరీక్షలు చేస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని స్థానిక వైద్యాధికారి మరోసారి టెస్టులు చేసి నిర్దారిస్తున్నారు. ఇప్పటివరకు చేసిన సర్వేలో బీపీ.. షుగర్ కేసులు అధికంగా కోస్తా జిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గిరిజనులు ఎక్కువగా ఉండే అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలు ఈ ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు.ఉప్పు తక్కువగా తినేవారు.. శారీరక శ్రమ ఎక్కువగా చేసే ప్రజలు ఉన్న జిల్లాల్లో అనారోగ్య సమస్యలుతక్కువగా నమోదవుతున్నట్లుగా తేల్చారు. బీపీ ఎక్కువగా ఉన్న 5 జిల్లాల్లో కోనసీమ 19.3 శాతం.. క్రిష్ణా 18.5 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 18.1 శాతం.. ఏలూరు జిల్లా 17.4 శాతం.. బాపట్ల జిల్లా 16.6 శాతం ఉండగా.. బీపీతో బాధ పడుతున్న వారు తక్కువగా ఉన్న జిల్లాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా 7.6 శాతం.. కర్నూలు 7.6 శాతం.. అనంతపురం 7.8 శాతం.. శ్రీసత్యసాయి 7.9 శాతం.. పార్వతీపురం మన్యం 9.3 శాతం ఉన్నట్లుగా గుర్తించారు.షుగర్ లో టాప్ ఐదు జిల్లాల విషయానికి వస్తే క్రిష్ణా జిల్లా 14.9 శాతం.. బాపట్ల జిల్లా14.2 వాతం.. గుంటూరు 14.3 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 14 శాతం మంది బాధ పడుతున్నట్లు గుర్తించారు. అదే సమయంలో అతి తక్కువ షుగర్ కేసులు నమోదైన జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు జిల్లా 2.6 శాతం.. కర్నూలు జిల్లా 4.8 శాతం.. పార్వతీపురం మన్యం 5.4 శాతం.. సత్యసాయి జిల్లా 5.9 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. క్యాన్సర్ తో బాధ పడుతున్న వారి సర్వే ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారు. మరికొద్ది వారాల్లోనే వెల్లడి కానున్నాయి.

# తెలంగాణాలో బీఆర్ఎస్ కోరుకుంటున్నది అదేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా అస్తిత్వమే సెంటిమెంట్. తెలంగాణా నినాదమే ఈ రోజుకు జనం గుండెల్లో బలంగా ఉంది. ఇపుడు తెలంగాణావాదులే పాలన చేస్తున్నారు. ఇబ్బందులు ఉండొచ్చు కానీ మా వాళ్ళు పాలిస్తున్నారు అన్న సంతృప్తి అయితే జనాలలో ఉంది. అలా తెలంగాణా వాదాన్ని రాజేసి బీఆర్ఎస్ పాతికేళ్ళ తన రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది.అందులో పదేళ్ళ పాటు అధికారాన్ని కూడా అనుభవించింది. ఇక 2000 నుంచి చూస్తే ఈ రోజు వరకూ బీఆర్ఎస్ అక్కడ ఉద్యమంలోనూ రాజకీయాల్లోనూ బలంగా ఉంది. బీఆర్ఎస్ ని పక్కన పెట్టి మాట్లాడేందుకు వీలు లేని పరిస్థితి ఉంది. ఈ రోజున బీఆర్ఎస్ ఓటమి పాలు కావచ్చు కానీ అది నివురు గప్పిన నిప్పులా లోపల వేడి అలాగే ఉంది.ఏ సందర్భంలోనైనా తెలంగాణా వాదాన్ని ప్రజ్వరిల్లచేసి దానితో మళ్ళీ అధికారం అందుకోవచ్చు అన్నదే బీఆర్ఎస్ ఆలోచన. ఇక తెలంగాణా రాజకీయ క్షేత్రంలో చూసుకుంటే ప్రధానంగా మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార కాంగ్రెస్ విపక్ష బీఆర్ఎస్, అలాగే విపక్షంలో రెండవ ప్లేస్ లో ఉన్న బీజేపీ. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాషాయం పార్టీ రెండు సీట్లు గెలిచి సత్తా చాటింది.దాంతో బీజేపీలో ఎక్కడ లేని ధీమా కనిపిస్తోంది. ఈసారి తాము తప్పకుండా అధికారంలోకి వస్తామని అంటోంది. అయితే ఉత్తర తెలంగాణాలో బీజేపీకి బలం ఉంది. కానీ మొత్తం తెలంగాణా అంతటా లేదు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణాలో బీఆర్ఎస్ కి పట్టుంది. అలాగే కాంగ్రెస్ కి రూరల్ బెల్ట్ లో గట్టి పట్టు ఉంది. ఈ క్రమంలో బీజేపీ ఈ కూడా తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే బీజేపీ దీని కోసం ఎన్డీయే కూటమిని తెలంగాణాలోనూ కట్టాలని చూస్తోంది అని వార్తలు వస్తున్నాయి.

అంటే ఏపీలో మాదిరిగా టీడీపీ, జనసేనలను కలుపుకుని ముందుకు వెళ్ళాలని చూస్తోందని అంటున్నారు. అంటే ఈ మూడు పార్టీలూ కలిస్తే బలంగా నిలిచి తెలంగాణాలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ని గద్దె దించవచ్చు అన్న ఆలోచన అన్న మాట. ఏపీలో సక్సెస్ అయిన ఎన్డీయే కూటమి ఫార్ములా తెలంగాణాలోనూ వర్కౌట్ అవుతుందని కమలనాథులు నమ్ముతున్నారు.పైపెచ్చు చంద్రబాబు రాజకీయ వ్యూహాలు పవన్ కళ్యాణ్ గ్లామర్ కలసి ఎన్డీయే కూటమిని అక్కడ పవర్ లోకి తెస్తాయని లెక్క వేస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే ఈ పొత్తులు




కుదిరి తెలంగాణాలో తెలుగుదేశంతో బీజేపీ చేతులు కలిపితే అది రాజకీయంగా కమలానికి ఎంతవరకూ ప్లస్ అవుతుంది అన్న చర్చ కూడా ఉంది.ఎందుకంటే 2018లో కాంగ్రెస్ టీడీపీ పొత్తు పెట్టుకున్నాయి. అయితే అప్పట్లో కేసీఆర్ ఆంధ్రా వాళ్ళ పెత్తనం అంటూ ఊరూ వాడా తిరిగి మరీ కాంగ్రెస్ అవకాశాల మీద చావు దెబ్బ కొట్టారు. ఆ విధంగా సెంటిమెంట్ పండి రెండోసారి బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చింది. మరి ఇపుడు బీజేపీ టీడీపీ చేతులు కలిపితే కేసీఆర్ కానీ బీఆర్ఎస్ నేతలు కానీ చూస్తూ ఊరుకుంటారా అన్నదే చర్చగా ఉంది.ఇప్పటికే గోదావరి క్రిష్ణా నీళ్ళు దోచుకునిపోతున్నారు అని ప్రచారం చేస్తూ వచ్చిన వారు అక్కడ టీడీపీ బీజేపీ దోస్తీని జనంలో పెట్టి మరీ సెంటిమెంట్ ని బయటకు తీస్తారు అని అంటున్నారు. ఇక బీజేపీ కూటమి కట్టి అధికారం కోసం దూకుడు చేస్తే హిందూ ఓట్ల పోలరైజేషన్ సంగతేమో కానీ మైనారిటీ ఓట్లు పోలరైజ్ అవుతాయి. అవి కాంగ్రెస్ ని దించాలనుకుంటే మరో బలమైన పార్టీగా బీఆర్ఎస్ వైపు మళ్ళి చాన్స్ ఉంటుంది అని అంటున్నారు.అంటే బీజేపీ కనుక తెలంగాణాలో ఎన్డీయే స్థాపనకు నడుం బిగిస్తే మాత్రం గులాబీ పార్టీకి రాజకీయంగా ప్రాణం లేచివచ్చినట్లే అని అంటున్నారు. అయితే ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో తెలియదు. బీజేపీ సొంతంగా ఎదుగుతోంది. కొంత అనుకూల వాతావరణం ఉంది. ఈ నేపథ్యంలో టీడీపీతో దోస్తీకి తెర తీస్తుందా దానికి స్థానిక బీజేపీ నేతలు అంగీకరిస్తారా అన్నది కూడా చర్చగా ఉంది.

# సిక్కోలు, అమరావతికి ఎయిర్ పోర్టు చంద్రబాబు మాస్టర్ ప్లాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఎయిర్ కనెక్టవిటీ పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పార్టీకే చెందిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడు కేంద్ర విమానయానశాఖ మంత్రిగా ఉండటంతో తన ఆలోచనలకు కార్యరూపం తీసుకువస్తున్నారు. ఇప్పటికే భోగాపురంలో అంతర్జాతీయ విమానశ్రయ పనులు చేస్తుండగా, కుప్పం, ఓర్వకల్లులోనూ విమానశ్రయాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. వీటికి అదనంగా కొత్తగా శ్రీకాకుళం, రాజధాని అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సన్నాహాలు మొదలయ్యాయి. దీంతో ఎయిర్ కనెక్టవిటీపై రాష్ట్రంలో విస్తృత చర్చ జరుగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. నవ నగరాల కాన్సెప్ట్ తో ఓ ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్న ప్రభుత్వం కొత్త రాజధానికి అన్నిరకాల రవాణా మార్గాలు ఉండాలని భావిస్తోంది. అయితే రాజధానికి కాస్త దూరంలో ఉన్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్నే రాజధానికి వాడుకోవాలని తొలుత భావించారు. అయితే ఈ విమానశ్రయం రాజధాని ప్రాంతానికి 30 కిలోమీటర్లు దూరం ఉండటంతో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో రాజధాని ప్రాంతంలోనే కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. అదేవిధంగా రాష్ట్రానికి ఓ మూలన ఉండే శ్రీకాకుళం జిల్లాలోనూ ఎయిర్ పోర్టు నిర్మిస్తే తీర ప్రాంత అభివృద్ధితోపాటు టూరిజం రంగం పుంజుకుంటుందని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, పక్కనే ఒడిశా రాష్ట్ర వాసులకు ఈ ఎయిర్ పోర్టు ఉపయోగపడుతుందని సర్కారు ఆలోచిస్తోంది.దీంతో శ్రీకాకుళం, అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థికపరమైన లోటుపాట్లు తెలుసుకోవాలని భావించింది. ఇందుకోసం నివేదిక తయారు చేసేందుకు అవసరమైన కన్సల్టెంట్ల నియామకానికి టెండర్లు ఆహ్వానించింది. ఈ నెల 21లోగా ఆన్ లైన్ లో టెండర్లు దాఖలు చేయాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఓ ప్రకటన జారీ చేసింది. ఈ నెల 24 టెక్నికల్ బిడ్స్, 27న ఫైనాన్సియల్ బిడ్స్ తెరవనున్నారు. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు



ఏ ప్రాంతం అవసరమో కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో స్పష్టం చేసింది.శ్రీకాకుళం జిల్లాలో నిర్మించనున్న విమానాశ్రయాన్ని శ్రీకాకుళం నగరానికి 70 కిలోమీటర్ల దూరంలోని ఈశాన్య దిశలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు చెబుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి, పక్కనే ఉన్న పలాస నియోజకవర్గాల మధ్య విమానశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. టెక్కలి గ్రానైట్ వ్యాపారానికి, పలాస జీడిపప్పు వ్యాపారానికి ప్రసిద్ధి. అంతేకాకుండా ఈ రెండు నియోజకవర్గాలతోపాటు ఆ పక్కనే ఉండే ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సముద్ర ఉత్పత్తులు లభ్యమవుతాయి. దీంతో ఆ ప్రాంతంలో విమానాశ్రయం నిర్మిస్తే కలిగే లాభనష్టాలపై నివేదిక ఇవ్వాలని కన్సల్టెన్సీ సంస్థలను ప్రభుత్వం కోరుతోంది. భవిష్యత్తు అవసరాలను గుర్తించి 35 ఏళ్లకు సరిపడా రన్ వేల నిర్మించేలా మాస్టర్ ప్లాన్ ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎయిర్ క్రాఫ్ట్ పార్కింగు స్టాండులు ఎన్ని ఉండాలి? ప్యాసింజర్, కార్గో టెర్మినళ్లు ఎలా ఉండాలి? అనే అంశాలపైనా నివేదిక ఇవ్వాలని కోరింది. విమానాశ్రయాలకు ఎంత భూమి అవసరం, ఇతర మార్గాల్లో ఆదాయం వచ్చేందుకు ఎంత భూమి అవసరం? తదితర సమస్త సమాచారం కన్సల్టెన్సీలు సూచించాల్సివుంటుంది.

# మోడీ వారసుడిని కాను....అక్కడికే పోవాల్సిందే !




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆయన అనూహ్యంగా దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ కి సీఎం అయ్యారు. ఇక ఒకసారి కాదు రెండుసార్లు పార్టీని గెలిపించారు. పాలనలో తనదైన శైలిని తీసుకుని వచ్చారు. బుల్డోజర్ తో అవినీతిని పెకిలించే సీఎం గా పేరు పడ్డారు. గ్యాంగ్ స్టర్స్ కన్నెర్ర అయ్యారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీలేని ధోరణితో దూకుడుగా వెళ్ళారు.బీసీలు ఇతర బడుగులు అధికంగా ఉన్న చోట మైనారిటీల రాజకీయ పలుకుబడి బలంగా ఉన్న చోట ఒక అగ్ర వర్ణ సీఎం అందునా హిందూత్వ భావజాలం కలిగిన బీజేపీ నుంచి వచ్చి ఏకంగా పదేళ్ళ పాటు సీఎం గా చేయడం అంటే మాటలు కాదు. పైగా ఆయనకు మంత్రిగా కూడా అనుభవం లేదు. సీఎం కాకముందు ఎంపీగా పనిచేశారు అంతే.ఆయనే యోగీ ఆదిత్యనాథ్. రీసెంట్ గా ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళ నిర్వహించి మరీ అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఆధ్యాత్మిక జాతరను సక్సెస్ ఫుల్ గా నిర్వహించడం ఆయనకే చెల్లింది. ఏకంగా 70 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని పెద్దగా వివాదాలు లేకుండా నిర్వహించిన యోగీ ఆదిత్యనాథ్ దేశంలో కీలక నేతగా ఉన్నారు.మరీ ముఖ్యంగా బీజేపీలో ఆయన ప్లేస్ ఏది అంటే ప్రధాని నరేంద్ర మోడీ తర్వాత అని చెబుతారు. నరేంద్ర మోడీ కనుక తప్పుకుంటే బీజేపీలో హిందూత్వ భావజాలంతో మోడీ కంటే ఎక్కువ రెట్లు పార్టీని ముందుకు తీసుకునిపోయే సత్తా యోగీకే ఉందని అంతా నమ్ముతారు.ఇదిలా ఉంటే యోగీ ఆదిత్యనాథ్ తాజాగా ఇండియా టుడే కాంక్లేవ్ లో పాల్గొన్నారు. ఆయన మీద అనేక ప్రశ్నలను యాంకర్ సంధించినపుడు కూల్ గానే జవాబు చెప్పారు. రాజకీయంగా కీలకమైన ప్రశ్నలు వేసినపుడు తడబాటు పడకుండానే ఆయన జవాబు చెప్పడం విశేషం.ఇంతకీ ఆయనను అడిగిన క్లిష్ట ప్రశ్న ఏంటి అంటే మోడీ వారసుడు మీరే కదా అని. దానిని ఆదిత్యనాథ్ జవాబు చూస్తే సంచలనంగానే ఉంది. తాను ఎవరికీ వారసుడిని కాదు అని ఆయన చెప్పేశారు. అంతే కాదు తాను గోరఖ్ పూర్ మఠం నుంచి వచ్చాను మళ్ళీ తాను అక్కడికే పోతాను అని తేల్చేశారు.అంటే తాను అనుకున్న ప్రజా సేవ చేసిన తరువాత తిరిగి ఆధ్యాత్మికత వైపే మళ్ళాలన్నదే యోగీ ఆదిత్యనాథ్ ఆలోచనగా ఉంది అని అంటున్నారు. దాదాపుగా యాభై ఏళ్ళకు చేరువ అయిన ఈ యూపీ సీఎం కి రాజకీయాల పట్ల కంటే సమాజ సేవ పట్ల ఆసక్తి ఉంది.

అంతే కాదు సనాతన ధర్మం మీద అనురక్తి ఉంది. ఆయన వీర హిందూత్వ గా గుర్తింపు పొందారు. ఆయన సీఎంగా ఉండబట్టే బీజేపీకి యూపీలో పలుకుబడి బాగానే ఉంది. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సీట్లు తగ్గినా బీజేపీకి పట్టుందని ఉప ఎన్నికల ఫలితాలు నిరూపించాయి.ఒక చేత్తే ఎస్పీని మరో చేత్తో బీఎస్పీని నిలువరిస్తూ బీజేపీని బలోపేతం చేస్తున్న యోగీ ఎప్పటికైనా ఈ దేశానికి ప్రధాని అవుతారని కాషాయం పార్టీలో అత్యధికుల మాట. ఇక ఆరెస్సెస్ మద్దతు కూడా ఆయనకు ఉంది. ఈ దేశ ప్రధానులు అంతా యూపీ నుంచే ఎక్కువగా వచ్చారు. ఆ విధంగా చూసినా అత్యధిక ఎంపీ సీట్లు ఉన్న యూపీ నుంచి యోగీ సీఎం కావడం అంటే అది కష్టమేమీ కాదు.పైగా బీజేపీలో ఇమేజ్ ఉన్న నాయకుడు జనాకర్షణ కలిగిన నేతగా యోగీ ఉన్నారు. ఆజన్మ బ్రహ్మచారి అయిన ఆయన నిస్వార్థంగా ప్రజా సేవలో ఉన్నారు. కుటుంబం బంధాలు లేవు, అవినీతి లేదు, ఈ దేశంలోని ప్రజలకు ఇవే కావాల్సింది. బీజేపీ చేతిలో ఉన్న తురుపు ముక్క యోగీ ఆదిత్యనాథ్ అని అంటారు. అయితే ఆయన మాత్రం నేను మోడీకి వారసుడిని కాదు, ప్రధానిగా పోటీలో లేను అంటున్నారు.కానీ రాజకీయాల్లో అనుకోనివే జరుగుతాయి. ఆ విధంగా ఆలోచిస్తే మాత్రం యోగీ ఏ విధంగా యూపీ సీఎం అయ్యారో అదే విధంగా ఆయన ఈ దేశానికి ఏదో నాటికి ప్రధాని అవుతారని అంటున్నారు. ఇక ఆయన కూడా సుదీర్ఘ కాలం మోడీ మాదిరిగానే ప్రధాని పీఠం మీద ఉంటారని చెబుతున్నారు. ఎందుకంటే రాజకీయంగా చూస్తే ఆయన చాలా చిన్న వయసులో ఉన్నారు కాబట్టి.ఇక జాతీయ స్థాయిలో బీజేపీలో చూసుకుంటే మోడీకి వారసుడిగా అమిత్ షా ఉంటారని అంటున్నారు. ఆయనే నంబర్ టూ గా ప్రభుత్వంలో పార్టీలో ఉన్నారు. అయితే యోగీ అవకాశాలను కొట్టిపారేయలేరు అని అంటున్నారు. ఇలాంటి చర్చల మధ్యనే యోగీ మాట్లాడిన మాటలు సంచలనం రేపుతున్నాయి.

# సమిష్టిగా రాణించిన భారత బౌలర్లు.. న్యూజిలాండ్ డీసెంట్ టోటల్





**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ వేదికగా న్యూజిలాండ్ తో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్ పర్వాలేదనిపించింది. భారత స్పిన్నర్లు చెలరేగినా డారిల్ మిచెల్, బ్రేస్ వెల్ అద్భుతంగా రాణించడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 251 పరుగుల మోస్తరు స్కోర్ చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ 101 బంతుల్లో 63 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. బ్రేస్ వెల్ 51 పరుగులు చేసి చివర్లో మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. జడేజా, షమీలకు ఒక వికెట్ దక్కింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న న్యూజిలాండ్ కు ఓపెనర్లు విల్ యంగ్, రచీన్ రవీంద్ర తొలి వికెట్ కు 57 పరుగులు జోడించి సూపర్ స్టార్ట్ ఇచ్చారు. ఈ టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న వరుణ్ చక్రవర్తి విల్ యంగ్ (15) ను ఔట్ చేసి భారత్ కు బ్రేక్ ఇచ్చాడు. ఇక్కడ నుంచి కివీస్ ఇన్నింగ్స్ పూర్తిగా డౌన్ అయిపోయింది. కుల్దీప్ యాదవ్ స్వల్ప వ్యవధిలో రచీన్ రవీంద్ర, విలియంసన్ లను ఔట్ చేసి న్యూజిలాండ్ కష్టాల్లో పడేశాడు. అద్భుత బంతితో ఊపు మీదున్న రచీన్ రవీంద్ర(37)ను బౌల్డ్ చేసి బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. ఇదే ఊపులో స్టార్ బ్యాటర్ విలియంసన్ వికెట్ తీసి కివీస్ ను చావు దెబ్బ కొట్టాడు. విలియంసన్ వికెట్ తో న్యూజిలాండ్ పూర్తిగా ఆత్మ రక్షణలోకి వెళ్ళిపోయింది. లాతమ్, మిచెల్ వికెట్ కు ప్రాధాన్యత ఇవ్వడంతో పరుగులు రావడం కష్టంగా మారింది. క్రీజ్ లో ఉన్నంత సేపు పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన లాతమ్ 18 పరుగులు చేసి జడేజా బౌలింగ్ లో పెవిలియన్ చేరాడు. ఈ దశలో మిచెల్ కు జత కలిసిన ఫిలిప్స్ భారత బౌలర్లను సమర్ధవంతంగా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించారు. అయితే వరుణ్ చక్రవర్తి 34 పరుగులు చేసిన ఫిలిప్స్ ను ఒక చక్కటి బంతికి పెవిలియన్ కు చేర్చాడు. దీంతో న్యూజిలాండ్ ఐదో వికెట్ ను కోల్పోయింది. ఒక ఎండ్ లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్ లో మిచెల్ ఓపిగ్గా ఆడుతూ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మిచెల్ ఔటైన తర్వాత బ్రేస్ వెల్ చివర్లో కొన్ని మెరుపులు మెరిపించాడు. 40 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 53 పరుగులు చేసి కివీస్ కు డీసెంట్ టోటల్ అందించాడు.

# ఫైనల్ మ్యాచ్‌కు నో ఛాన్స్.. కన్నీళ్లు పెట్టుకున్న కివీస్ ఫాస్ట్ బౌలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ గ్రాండ్ గా ప్రారంభమైంది. దుబాయ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. పిచ్ మొదట బ్యాటింగ్ కు అనుకూలిస్తుందని కివీస్ కెప్టెన్ సాంట్నర్ చెప్పాడు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఒక మార్పుతో బరిలోకి దిగింది. గాయం కారణంగా మ్యాట్ హెన్రీ ఫైనల్ కు మ్యాచ్ కు దూరమయ్యాడు. ఫైనల్ సమయానికి పూర్తి ఫిట్ నెస్ సాధిస్తాడనుకున్నా అది సాధ్యపడలేదు. దీంతో హెన్రీ స్థానంలో నాథన్ స్మిత్ తుది జట్టులోకి వచ్చాడు. ఫైనల్ లో ఆడలేకపోయినందుకు హెన్రీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. మ్యాచ్ కు ముందు కన్నీళ్లు పెట్టుకున్నాడు. న్యూజిలాండ్ హెడ్ కోచ్ అతన్ని ఓదారుస్తున్నారు. ఈ ఎమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో మాట్ హెన్రీ నాలుగు మ్యాచ్‌ల్లో 16.70 యావరేజ్ తో 10 వికెట్లు పడగొట్టి టోర్నీ టాప్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ 5 వికెట్లతో సత్తా చాటాడు. ఫైనల్లో భారత్ పై అద్భుత రికార్డ్ ఉన్న హెన్రీ లేకపోవడం న్యూజిలాండ్ మైనస్ గా మారింది. లాహోర్ వేదికగా బుధవారం(మార్చి 5) సౌతాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్లో హెన్రీ గాయపడ్డాడు. హెన్రిచ్ క్లాసెన్‌ను క్యాచ్ పట్టడానికి డైవ్ చేసిన ఈ కివీస్ పేసర్ భుజానికి గాయమైంది. కాసేపు గ్రౌండ్ లో ఇబ్బందిపడ్డారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ప్రస్తుతం న్యూజిలాండ్ 25 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. క్రీజ్ లో డారిల్ మిచెల్ (25), గ్లెన్ ఫిలిప్స్ (3) ఉన్నారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. వరుణ్ చక్రవర్తి, జడేజాలకు తలో వికెట్ లభించింది.

# కోహ్లీ ఖాతాలో మరో రికార్డు



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతున్న సమయంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఇది కోహ్లీ ఆడుతున్న వరుసగా మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్. అంతేకాకుండా 550 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రెండవ భారత ఆటగాడిగా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ (664 మ్యాచ్‌లు) మాత్రమే అతని కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.

2013లో రిటైర్ అయిన సచిన్ టెండూల్కర్ 200 టెస్టులు, 463 వన్డేలు, ఒక టీ20 ఆడాడు. కోహ్లీ ఇప్పటివరకు 123 టెస్టులు, 302 వన్డేలు, 125 టీ20లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫైనల్‌కు ముందు నాలుగు మ్యాచ్‌లలో ఒక సెంచరీతో సహా 217 పరుగులు చేశాడు. వన్డేల్లో కోహ్లీ ఇప్పటివరకు 58.11 సగటుతో 14,180 పరుగులు చేశాడు. అంతేకాకుండా 51 సెంచరీలు సాధించి తన ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాడు. ఐసీసీ రివ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ కోహ్లీని 50 ఓవర్ల ఫార్మాట్‌కు తిరుగులేని రాజుగా అభివర్ణించాడు. కోహ్లీ తన ఆటను మెరుగుపరచడానికి ప్రయత్నించాడని, దాని వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నాడని చెప్పాడు. అయితే ఇప్పుడు అతను తన సహజమైన ఆటను ఆడుతున్నాడని, సింగిల్స్ తీస్తూ, బంతిని అనవరంగా గాల్లోకి లేపకుండా, అవసరమైతేనే భారీ షాట్లు కొడుతున్నాడని అన్నాడు.

కోహ్లీ తన ఆటలో ఎల్లప్పుడూ శక్తిని చూపిస్తూ, ప్రతి బంతిని ఆడుతూ క్రీజులో నిలదొక్కుకుంటాడని రవిశాస్త్రి కొనియాడాడు.



కృతి శెట్టి గ్లామర్ లుక్స్

# సాయి పల్లవి ఎప్పుడు కనిపిస్తుంది..?



కథలను ఎంపిక చేసుకోవడమే కాదు వాటిలో తన అభినయంతో అలరిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది సహజ నటి సాయి పల్లవి. మలయాళ ప్రేమమ్ తో అదరగొట్టిన అమ్మడు తెలుగులో ఫిదా అంటూ మొదలు పెట్టి లేటెస్ట్ గా వచ్చిన తండేల్ వరకు సాయి పల్లవి సినిమాలో ఉంటే ఆ లెక్క వేరే అనేలా క్రేజ్ తెచ్చుకుంది. ప్రతి సినిమాలో తన పాత్రతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తూ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తుంది అమ్మడు. ఐతే తండేల్ తో సూపర్ హిట్ అందుకున్న సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఏం చేస్తుందో అని ఆడియన్స్ ఎగ్జైట్ అవుతున్నారు. సాయి పల్లవి ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తుంది. అక్కడ ఏక్ దిన్, రామాయణం కథలతో అలరించబోతుంది. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక తప్పకుండా సాయి పల్లవి బాలీవుడ్ లో కూడా బిజీ అవుతుందని చెప్పొచ్చు. ఇక సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మళ్లీ ఇప్పుడప్పుడే చూడటం కష్టమని అనిపిస్తుంది. ఎందుకంటే ఆమెకు నచ్చే కథలు రావట్లేదని టాక్. సాయి పల్లవి ని ఊహించుకుని కథలు రాసే రేంజ్ కి ఆమె వెళ్లినా కొన్ని కథలు విన్నా కూడా అవి అంతగా ప్రభావం చూపించట్లేదని చెప్పి నో చెప్పేసిందట. అందుకే సాయి పల్లవి ఓకే చెప్పింది అంటే సినిమా సూపర్ హిట్ అన్నట్టే ఫిక్స్ అవ్వొచ్చు. ఇదిలా ఉంటే నితిన్ హీరోగా బలగం వేణు డైరెక్షన్ లో నెక్స్ట్ ఎల్లమ్మ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో టైటిల్ రోల్ లో సాయి పల్లవిని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దిల్ రాజు సినిమా కాబట్టి సాయి పల్లవి నో చెప్పే ఛాన్స్ లేదు. సో ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లే ఛాన్స్ ఉండగా నెక్స్ట్ ఇయర్ సాయి పల్లవిని తెర మీద చూసే ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ సాయి పల్లవి ఆ సినిమా చేయకపోతే మాత్రం ఆమెను తెలుగు తెర మీద మరింత లేట్ గా చూసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. నితిన్ తో సాయి పల్లవి ఇదివరకు కూడా ఈ కాంబో చేయాల్సింది కానీ కుదరలేదు. మరి ఎల్లమ్మకు సాయి పల్లవి సైన్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ లో తప్ప సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఎక్కడ కమిట్ అవ్వలేదు. మరి అమ్మడు ప్లానింగ్ ఎలా చేస్తుందో కానీ అమ్మడి ఫ్యాన్స్ మాత్రం సాయి పల్లవి ఎంత త్వరగా సినిమా చేస్తే అంత త్వరగా చూసేయాలని ఆసక్తిగా ఉన్నారు.



తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com